News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :220 | ఖమ్మం | బుధవారం, సెప్టెంబర్ 25, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఇకపై ఎక్కడా ఆక్రమణలు జరగొద్దు



- ఓఆర్ఆర్ లోపల చెరువులు, నాలాల వివరాలు సేకరించాలి
- ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను గుర్తించాలి
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- అర్హులైన పేదలకు రెండు పడకగదుల ఇళ్లు లేదా ప్రత్యామ్నాయం చూపించాలి
- దసరాలోపు కేంద్రానికి మెట్రో విస్తరణపై డీపీఆర్
- సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్ మహానగరంలో అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) లోపల ఉన్న ప్రతి చెరువు, నాలాల్లో ఆక్రమణల వివరాలు సేకరించాలని, అంతటా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను గుర్తించాలని, సంబంధిత పూర్తిస్థాయి నివేదికను ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇకపై ఎక్కడా ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని, అన్ని చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని అన్నారు. ఆక్రమిత చెరువులు, నాలాలతో పాటు మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న అర్హులైన పేదల వివరాలు సేకరించాలని చెప్పారు. ఆయా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి రావద్దని, వారికి రెండు పడకగదుల ఇళ్లు కేటాయించాలని లేదా మరో ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు.

దసరాలోపు మెట్రో విస్తరణ మార్గానికి సంబంధించి పూర్తిస్థాయి డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలని సూచించారు. ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గానికి సంబంధించి పూర్తిస్థాయి నివేదిక రూపొందించాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పురపాలక ముఖ్య కార్యదర్శి దానకిశోర్, మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

# నిర్లక్ష్యం.. సహించం..

## సాగర్ ఎడమ కాల్వ మరమ్మతులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- ఇంకా ఎన్ని రోజులు చేస్తరు
- ఇంజనీర్లపై ఎందుకు చర్య తీసుకోవద్దు
- సాగర్ ఎడమ కాల్వ మరమ్మతులపై ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నాగార్జున సాగర్ ఎడమ కాల్వ మరమ్మతు పనుల్లో జాప్యంపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఇంకా ఎన్నిరోజులు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమని చెప్పారు. పనుల్లో జాప్యానికి కారణమైన ఇంజినీర్లపై ఎందుకు చర్యలు తీసుకోవద్దో తెలుపాలన్నారు. ఇటీవల వచ్చిన వరదలకు సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగితపు రామచంద్రాపురం వద్ద

వివరాలు 2లో..



# అమృత్ పథకంపై కేటీఆర్, బండి సంజయ్ మధ్య వాగ్యుద్ధం

ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ఉందంటూ కేటీఆర్ వ్యాఖ్యలు... మేలుకో బాలుడా అంటూ బండి సంజయ్ కౌంటర్

- అమృత్ పథకంపై పాలు తాగిన దొంగ పిల్లిలా కళ్లు మూసుకున్నారని విమర్శ
- కాంగ్రెస్ చుట్టూ మీరు డ్యాన్స్ చేస్తుంటే... ముందే అవినీతిపై మాట్లాడామన్న సంజయ్

కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య ఎక్స్ వేదిక ట్వీట్ యుద్ధం సాగింది. దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా మీ తీరు ఉందని కేటీఆర్ విమర్శించగా,

వివరాలు 2లో..



# వైసీపీకి ఊహించని దెబ్బ.. రాజ్యసభ సభ్యత్వానికి ఆర్.కృష్ణయ్య రాజీనామా

ఏపీలో అధికారం కోల్పోయిన వైసీపీకి మరో షాక్ తగిలింది. వైసీపీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఉన్న ఆర్.కృష్ణయ్య తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజ్యసభ చైర్మన్ ఆయన రాజీనామాను ఆమోదించారు. కృష్ణయ్య రాజీనామాతో ఏపీ నుంచి రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకే రాజీనామా చేశానని ఆర్.కృష్ణయ్య చెప్పారు. 100 బీసీ సంఘాలతో చర్చించిన తర్వాతే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఏపీ నుంచి ఒక స్థానం ఖాళీ అయినట్లు రాజ్యసభ కార్యాలయం నుంచి బులిటెన్ విడుదల చేశారు.

2022లో ఏపీలో వైసీపీ అధికారంలో

వివరాలు 2లో..

# రేవంత్ కోర్టుకు రావాలి

ఓటుకు నోటు కేసులో విచారణకు హాజరు కావాలని సీఎం రేవంత్ రెడ్డికి నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. నాంపల్లి కోర్టులో ఓటుకు నోటు కేసుకు సంబంధించి నేడు విచారణ జరిగింది. విచారణకు మత్తయ్య హాజరయ్యారు. రేవంత్ రెడ్డి సహా మిగతా నిందితులు విచారణకు గైర్హాజరయ్యారు. రేవంత్ రెడ్డితో పాటు ఉదయ్ సింహ, వేం కృష్ణ కీర్తన్, సండ్ర వెంకటవీరయ్య, సెబాస్టియన్ విచారణకు హాజరు కాలేదు.నిందితులు విచారణకు గైర్హాజరు కావడంపై నాంపల్లి కోర్టు అసహనం వ్యక్తం చేసింది. అయితే నేటి విచారణకు మినహాయింపు ఇవ్వాలని నిందితులు కోర్టును అభ్యర్థించారు. వారి అభ్యర్థనను కోర్టు అంగీకరించింది. అక్టోబర్ 16న విచారణకు హాజరు కావాలని రేవంత్ రెడ్డి సహా నిందితులకు కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.




- ఓటుకు నోటు కేసు... విచారణకు హాజరు కావాలని రేవంత్ రెడ్డికి కోర్టు ఆదేశం
- నాంపల్లి కోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ
- విచారణకు మత్తయ్య మినహా మిగతా నిందితులు గైర్హాజరు
- విచారణకు గైర్హాజరు కావడంపై నాంపల్లి కోర్టు అసహనం

వివరాలు 2లో..

# జగన్.. తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత మీకు లేదా?



అమరావతి: గత ప్రభుత్వంలో దేవాలయాల్లో జరిగిన ఘటనల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్ దేవుడిని దర్శించుకోవచ్చని.. కానీ ఆయనకు వేంకటేశ్వరస్వామిపై నమ్మకం ఉందా? లేదా? అనేది ముఖ్యమన్నారు. తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత జగన్‌కు లేదా? అని నిలదీశారు. ఈ మేరకు 'ఎక్స్'లో చంద్రబాబు పోస్ట్ చేశారు. "నమ్మకం ఉంటే అన్యమతస్థులు సంప్రదాయం ప్రకారం తిరుమలలో

వివరాలు 2లో..

# సిట్ అధిపతిగా సర్వశ్రేష్ఠ త్రిపాఠి



- సభ్యులుగా విశాఖ డీఐజీ గోపీనాథ్ జెట్టి, వైఎస్సార్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు
- తిరుమలలో అపచారాలపై విచారణ

జగన్ పాలనలో తిరుమలలో జరిగిన అపచారాలు, లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వులు కలిసిన కల్తీ నెయ్యి వినియోగం,

వివరాలు 2లో..

# విద్యాశాఖకు మంత్రి లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ

- డీఎస్సీ ఫలితాల విడుదలపై జాప్యం
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్స్ వేదికగా ప్రశ్నించిన బీఆర్ఎస్ నేత
- జూలై 18 నుండి ఆగస్టు 5 వరకు జరిగిన డీఎస్సీ పరీక్షలు
- టీచర్ల అవసరం ఉందంటూ ప్రభుత్వం హడావుడిగా పరీక్షలు నిర్వహించిందన్న ఆర్ఎస్‌పీ

వివరాలు 2లో..



# శ్రీలంక కొత్త ప్రధానిగా హరిణి అమరసూర్య ప్రమాణం



- అమరసూర్యతో ప్రమాణం చేయించిన దేశాధ్యక్షుడు
- బండారు నాయకే తర్వాత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మహిళా నేత అమరసూర్య
- కేబినెట్ మంత్రులుగా మరో ఇద్దరు ప్రమాణం

వివరాలు 2లో..

# ఎఫ్‌టీఎల్ ఎంత వరకు?

- నిర్ధారించే పనిలో కలెక్టర్లు నిమగ్నం
- ఇప్పటికే 71 చెరువులకు ప్రాథమిక నోటిఫికేషన్
- నెలరోజుల్లో తుది నిర్ధారణకు ఏర్పాట్లు

ఒకవైపు జీహెచ్ఎంసీ పరిధిలోని నీటివనరుల్లో ఆక్రమణలను హైడ్రా కూల్చివేస్తుండగా, మరోవైపు ఔటర్ రింగ్ రోడ్డు బయట చెరువులకు పూర్తిస్థాయి నీటిమట్టం(ఎఫ్‌టీఎల్) నిర్ధారించి, నోటిఫికేషన్లు జారీ చేయడంలో ఐదు జిల్లాల కలెక్టర్లు నిమగ్నమయ్యారు. ఇప్పటికే 71 చెరువులకు ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించి, ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేశారు. ఎఫ్‌టీఎల్ వివరాలతోపాటు మ్యాప్‌లను కూడా

వివరాలు 2లో..





# ఈసారి వడ్లసాగులో రికార్డు.. సగానికి పైగా సన్నాలే

- సగానికిపైగా సన్నాలే రికార్డు స్థాయిలో 60శాతం సన్న వడ్ల సాగు
- మొత్తం 60.39 లక్షల ఎకరాల్లో వరి.. అందులో 36.80 లక్షల ఎకరాల్లో సన్న రకాలే
- సర్కార్ రూ.500 బోనస్ ప్రకటించడంతో రైతుల మొగ్గు
- గతంలో 25 నుంచి 30 శాతమే సన్నాల సాగు

ఈ సీజన్‌లో సన్న వడ్ల సాగు భారీగా పెరిగింది. ఈ వానాకాలంలో రాష్ట్రవ్యాప్తంగా 60.39 లక్షల ఎకరాల్లో వరి సాగవ్వగా, అందులో 36.80 లక్షల ఎకరాల్లో సన్న వడ్లే సాగైనట్టు వ్యవసాయ శాఖ అధ్యయనంలో తేలింది. అంటే మొత్తం వరి సాగులో 60 శాతం సన్న రకాలే. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్

వివరాలు 2లో..

# ఎఫ్‌టీఎల్ ఎంత వరకు?

- మొదటి పేజీ తరువాయి

జతచేసి హెచ్ఎండీఏకి కలెక్టర్లు పంపించారు. వీటిని నోటిఫై చేసి అభ్యంతరాలుంటే 30 రోజుల్లో తెలపాలని హెచ్ఎండీఏ కోరింది. చెరువులు, ఇతర నీటి వనరులను సంరక్షించడానికి లేక్ ప్రొటెక్షన్ కమిటీ(ఎల్‌పీసీ) 2010లోనే ఏర్పాటైనప్పటికీ పూర్తిస్థాయిలో పనిచేయలేదు. ఈ కమిటీ నీటివనరుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను గుర్తించి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయాలి. 30 రోజుల్లో అభ్యంతరాలను స్వీకరించి తుది నోటిఫికేషన్ జారీ చేయాలి. అనంతరం రక్షణ చర్యలు చేపట్టాలి. అయితే కొన్ని చెరువులవి మాత్రమే తుది నోటిఫికేషన్ వరకు వచ్చాయి. ప్రాథమిక నోటిషికేషన్ కూడా పూర్తి స్థాయిలో జరగలేదు. ప్రస్తుత ప్రభుత్వం నీటివనరుల్లో ఆక్రమణలు తొలగించి వాటిని రక్షించడంతోపాటు ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించే ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించింది. నదులతోపాటు చెరువులు, లేక్‌లు, ఇతర నీటి వనరుల్లో ఎఫ్‌టీఎల్ వరకు ఎలాంటి నిర్మాణాలను అనుమతించరాదని 2012, 2016లో పురపాలకశాఖ వేర్వేరు జీవోలు ఇచ్చింది. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోనూ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, బఫర్‌జోన్‌లు రిక్రియేషన్‌కు సంబంధించినవి మాత్రమేనని పేర్కొంది.

దీని ప్రకారం... నగరపాలక సంస్థలు, పురపాలక, నగర పంచాయతీలు, హెచ్ఎండీఏ ప్రాంతాల్లో నది సరిహద్దుకు 50 మీటర్ల వరకు బఫర్ జోన్ ఉంటుంది. 2016లో పురపాలకశాఖ ఇచ్చిన జీవో-7 ప్రకారం నీటిపారుదల, రెవెన్యూ శాఖలు ఈ సరిహద్దును నిర్ణయించాలి. పది హెక్టార్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న లేక్‌లు, చెరువులు, కుంటల్లో ఎఫ్‌టీఎల్ నుంచి 30 మీటర్ల వరకు బఫర్‌జోన్ ఉంటుంది. ఈ 30 మీటర్లలో 12 అడుగుల మేర వాకింగ్, సైక్లింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటు చేసుకోవచ్చు. పది హెక్టార్ల కంటే తక్కువ విస్తీర్ణమున్న నీటి వనరులకు తొమ్మిది మీటర్ల వరకు బఫర్‌జోన్ ఉంటుంది. 10 మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణమున్న కాలువలు, వాగులు, నాలాలు మొదలైన వాటికి నిర్ణయించిన సరిహద్దు నుంచి తొమ్మిది మీటర్లు, పది మీటర్ల వరకు వెడల్పు ఉంటే రెండు

మీటర్ల బఫర్ జోన్ ఉంటుంది. ఎఫ్‌టీఎల్ సరిహద్దులను మ్యాప్‌ల ఆధారంగా నీటిపారుదలశాఖ గుర్తించి, సర్వే నంబర్ల ఆధారంగా రెవెన్యూ శాఖ పరిశీలించి సర్టిఫై చేయాలి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఓఆర్ఆర్ బయట ఉన్న 71 చెరువులకు ఆయా జిల్లాల కలెక్టర్ల నివేదికల ఆధారంగా ఈ నెలలోనే ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేశారు. ఇందులో రంగారెడ్డి జిల్లాలో ఏడు, సంగారెడ్డి జిల్లాలో పది, సిద్దిపేట జిల్లాలో 20, మేడ్చల్-మల్కాజిగిరిలో 27, యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఐదు చెరువులు ఉన్నాయి.

# ఈసారి వడ్లసాగులో రికార్డు.. సగానికి పైగా సన్నాలే

- మొదటి పేజీ తరువాయి

ఇస్తామని అసెంబ్లీ ఎన్నికల టైమ్‌లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు ఈ సీజన్ నుంచే రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించింది. దీంతో రైతులు సన్న వడ్ల సాగు వైపు మొగ్గు చూపారు. మరోవైపు ప్రభుత్వం ఇప్పటికే సన్న వడ్ల కొనుగోలుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నది. దొడ్డు, సన్న వడ్ల కొనుగోలుకు వేర్వేరుగా సెంటర్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది.

**సన్నాల సాగును ప్రోత్సహించని గత ప్రభుత్వం**

రాష్ట్రంలో 80 శాతానికి పైగా కుటుంబాలు సన్న బియ్యమే తింటున్నాయి. సన్న వడ్లకు అధిక డిమాండ్ ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం సన్నాల సాగును ప్రోత్సహించలేదు. గతంలో 25 నుంచి 30 శాతానికి మించి సన్న వడ్ల సాగు జరగలేదు. రైతులు కొన్నేండ్లుగా 20 లక్షల ఎకరాలకు మించి సన్నాలు సాగు చేయలేదు. మూడేండ్ల కింద అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సన్న వడ్లు వేయాలని, బోనస్ ఇస్తామని ప్రకటించింది. కానీ ఆ తర్వాత అమలు చేయలేదు. దీంతో రైతులు సన్న వడ్లను మద్దతు ధర కంటే తక్కువ ధరకే వ్యాపారులకు అమ్ముకోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో రైతులు సన్నాల సాగును చాలా వరకు తగ్గించి దొడ్డు రకాలనే సాగు చేస్తూ వస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ బోనస్ ప్రకటించడంతో సన్నాల వైపు మొగ్గు చూపారు.

**సన్న బియ్యం పంపిణీకి సర్కార్ ప్రణాళిక..**

ప్రభుత్వం ఇప్పటికే హాస్టళ్లు, స్కూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుదారులకు వచ్చే జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రకటించింది. దీంతో రాష్ట్రంలో 25 లక్షల టన్నుల మేర సన్న బియ్యం డిమాండ్ ఏర్పడింది. ఇప్పుడు సన్నాల సాగు పెరగడంతో డిమాండ్ కు సరిపడా సరఫరా మన రాష్ట్రంలోనే ఉండనుంది.

గతంలో డిమాండ్ కు తగ్గట్టు సన్న బియ్యం అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉండేది. ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించి సన్నాల సాగును ప్రోత్సహించడంతో ఈసారి 36.80 లక్షల ఎకరాల్లో సన్నాలు సాగయ్యాయి. తద్వారా 88 లక్షల టన్నుల పంట దిగుబడి వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తున్నది. ఈ వడ్లను కొనుగోలు చేసి బియ్యంగా మార్చి రేషన్‌లో పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నది.

**పెట్టుబడి ఎక్కువే..**

సన్న రకాలు సాగు చేస్తే, దొడ్డు రకాల కంటే ఎక్కువ కాలం నీళ్ల అవసరం ఉంటుంది. చీడ పీడలు కూడా ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉంటాయి. దీంతో పెస్టిసైడ్స్ కోసం ఎకరాకు అదనంగా రూ.5 వేల వరకు పెట్టుబడి పెరుగుతుంది. అలాగే దొడ్డు రకాలతో పోలిస్తే సన్నాల దిగు బడి ఎకరానికి మూడు నుంచి ఐదు క్వింటాళ్ల మేర తక్కువ వస్తుంది. దీంతో ఇన్నాళ్లు రైతు లు సన్న రకాల సాగుకు ముందుకురాలేదు.

అయితే ప్రస్తుతం ప్రభుత్వం బోనస్ ప్రకటించ డంతో పెట్టుబడి పోను లాభం చేకూరే అవకాశం ఉందని రైతులు సన్నాల వైపు మొగ్గు చూపుతు న్నారు. బోనస్ తో రైతులకు అదనపు భారం తప్పి, లాభం చేకూరుతుందని వ్యవసాయ నిపుణులు అంటున్నారు.

# అమృత్ పథకంపై కేటీఆర్, బండి సంజయ్ మధ్య వాగ్యుద్ధం

- మొదటి పేజీ తరువాయి

అస్తిత్వం కోసం కేటీఆర్ డ్రామాలు చేస్తున్నారని బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. ట్విట్టర్ వేదికగా నేతలు పరస్పరం విమర్శలు గుప్పించుకున్నారు.

"బండి సంజయ్ గారికి" అంటూ మొదట కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ వ్యవహారం దొంగలుపడ్డ ఆరు నెలలకి కుక్కలు మొరిగినట్టు ఉందని విమర్శించారు. మీరు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అన్న విషయం మర్చి పోయినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. అమృత్ మీ కేంద్ర పథకమేనని, అందులో అవినీతి జరిగిందని ముందుగా చెప్పింది స్వయానా మీ పార్టీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డేనని పేర్కొన్నారు. అయినప్పటికీ పాలు తాగుతున్న దొంగ పిల్లిలా కళ్లు మూసుకున్నారని ఆరోపించారు.

ఈ వ్యవహారం మొత్తం ఆధారాలతో తాము బయటపెట్టాక ఈ చిల్లర మాటలు దేనికి? సీవీసీ స్వతంత్ర సంస్థ... దానికి మీ సిఫార్సు దేనికి? అని ప్రశ్నించారు. అయినా మీ అజబ్ ప్రేమ్‌కి గజబ్ కహానీ అందరూ గమనిస్తూనే ఉన్నారని వ్యాఖ్యానించారు.

**బండి సంజయ్ కౌంటర్**

కేటీఆర్ ట్వీట్ లేఖకు బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. "మేలుకో బాలుడా... ప్రజలు మీ 'గోల్‌మాల్'ను కొనుగోలు చేయడం లేదు" అని చురక అంటించారు. మీ పెర్ఫార్మెన్స్‌కు కాంగ్రెస్ పార్టీ అదే పనిగా మీకు అభినందనలు తెలియజేస్తోంది అని తెలిపారు. కానీ ఇది మరో 'డ్రామారావు' వ్యవహారం అని ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. ప్రియమైన గజినీ... కాంగ్రెస్ చుట్టూ మీరు డ్యాన్స్ చేయడంలో బిజీగా ఉన్నారు, కానీ బీజేపీ అంతకు ముందు నుంచే అమృత్ టెండర్ల అవినీతిపై మాట్లాడుతోంది అని వెల్లడించారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తన స్వంత 'కల్ హో నా హో' దృష్టాంతంలో కూరుకుపోయిందన్నారు. ఎలాంటి అక్రమాలు జరగలేదని వారు నమ్మితే వెంటనే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ విచారణను కోరాలని డిమాండ్ చేశారు. విచారణ కూడా వేగవంతమయ్యేలా చూస్తామన్నారు. మీ 'అజబ్ ప్రేమ్ కీ గజబ్ కహానీ'లో బీజేపీకి అతిథి పాత్ర అవసరం లేదని, తాము ప్రజల కోసమే ఉన్నామని బండి సంజయ్ పేర్కొన్నారు.

# నామినేటెడ్ నజరానా

- మొదటి పేజీ తరువాయి

చోటు కల్పించింది. మిగతా 13 కార్పొరేషన్లకు ప్రస్తుతానికి ఛైర్మన్లను మాత్రమే ప్రకటించింది. రాష్ట్రంలో ఇటీవలి ఎన్నికల్లో తెదేపా, జనసేన, భాజపాల మధ్య సీట్ల పంపకానికి అనుసరించిన సూత్రాన్నే, ఈ పోస్టుల భర్తీలోనూ వర్తింపజేసింది. అదే దామాషాలో మూడు పార్టీలకు పదవులు దక్కాయి. తెదేపా నుంచి 16 మందిని ఛైర్మన్లుగా, 53 మందిని సభ్యులుగాబీ జనసేన నుంచి ముగ్గురిని ఛైర్మన్లుగా, తొమ్మిది మందిని సభ్యులుగాబీ భాజపా నుంచి ఒకరిని ఛైర్మన్‌గా, ఐదుగురిని సభ్యులుగా నియమించారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పోస్టు తెదేపాకు దక్కింది. ఇది తొలి విడత మాత్రమే. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, నియోజకవర్గ స్థాయి వరకు ఇంకా భారీగా నామినేటెడ్ పోస్టులు, వివిధ దేవాలయాలకు పాలకమండళ్లను ప్రకటించాల్సి ఉంది. వాటికీ ప్రస్తుత విధానంలోనే మూడు పార్టీల మధ్య సర్దుబాటు చేయనుంది. కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్ల ఎంపికలో.. కష్టకాలంలోనూ తెదేపాను అంటిపెట్టుకుని అత్యంత విధేయత, అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేసిన వారికి ప్రాధాన్యమిచ్చారు. ఎన్డీయే పొత్తులో భాగంగా టికెట్ దక్కని వారికి, రాజకీయ సమీకరణాల్లో భాగంగా ఇంకా బలమైన అభ్యర్థులకు టికెట్ ఇవ్వాల్సి వచ్చినప్పుడు, పార్టీ ఆదేశాలకు కట్టుబడి త్యాగం చేసిన వారికి, పొత్తు ధర్మాన్ని పాటించి కూటమి అభ్యర్థుల విజయానికి కృషిచేసిన వారికి గుర్తింపు లభించింది. కొందరు అతి సామాన్యులను పదవులతో గౌరవించింది.

**టికెట్ రానివారిని వరించిన పదవులు**

ఇటీవలి ఎన్నికల్లో పొత్తులో భాగంగా టికెట్ దక్కని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు వంటి సీనియర్లకు ఈ పోస్టుల భర్తీలో సముచిత ప్రాధాన్యమిచ్చారు. కొనకళ్లను ఆర్టీసీ ఛైర్మన్‌గా నియమించారు. కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న ఆయన మచిలీపట్నం లోక్‌సభ స్థానం నుంచి మూడుసార్లు పోటీచేసి, రెండుసార్లు ఎంపీగా గెలుపొందారు. తాజా ఎన్నికల్లో మచిలీపట్నం ఎంపీ లేదా పెడన ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. మచిలీపట్నం ఎంపీ సీటు జనసేనకు కేటాయించడంతో కొనకళ్లకు అవకాశం దక్కలేదు. పెడన అసెంబ్లీ టికెట్ కూడా ఇవ్వలేకపోయారు. కొనకళ్ల గొప్ప త్యాగం చేశారని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు అభినందించారు. ఇప్పుడాయన్ను కీలకమైన ఆర్టీసీ ఛైర్మన్ పోస్టులో నియమించారు.

అనకాపల్లి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణకు ఇటీవల ఎన్నికల్లో టికెట్ దక్కలేదు. అనకాపల్లి సీటు జనసేనకు కేటాయించడంతో ఆయన మొదట్లో కొంత అసంతృప్తితో ఉన్నా, అధినేత ఆదేశాలకు కట్టుబడి జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ విజయానికి కృషిచేశారు. అందుకు గుర్తింపుగా ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి కట్టబెట్టారు.

విజయనగరం జిల్లా నెల్లిమర్ల తెదేపా టికెట్ ఇన్‌ఛార్జి కర్రోతు బంగార్రాజుకే ఖాయమనుకున్నారు. యువగళం పాదయాత్ర విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించడంలోనూ ఆయన కీలకపాత్ర పోషించారు. కానీ ఆ స్థానాన్ని జనసేనకు కేటాయించడంతో బంగార్రాజుకు నిరాశ ఎదురైంది. ఇప్పుడాయన్ను కీలకమైన మార్క్‌ఫెడ్ ఛైర్మన్ పదవి వరించింది.

**త్యాగధనులకు తగిన గుర్తింపు**

ఏపీఐఐసీ ఛైర్మన్‌గా నియమితులైన మంతెన రామరాజు పార్టీ ఆదేశాల మేరకు అసెంబ్లీ టికెట్ త్యాగం చేశారు. ఉండి ఎమ్మెల్యేగా ఉన్న రామరాజే అభ్యర్థిగా పార్టీ మొదట్లో ప్రకటించింది. చివరకు అక్కడ రఘురామకృష్ణరాజుకు టికెట్ ఇవ్వాల్సి రావడంతో, రామరాజు పోటీ నుంచి వైదొలిగారు. రఘురామ విజయానికి కృషిచేశారు. దానికి గుర్తింపుగా కీలకమైన ఏపీఐఐసీ ఛైర్మన్ పదవి ఆయనకు దక్కింది.

# నిర్లక్ష్యం.. సహించం..

- మొదటి పేజీ తరువాయి

నాగర్జున సాగర్ ఎడమ కాలువకు గండిపడింది. గండి పూడ్చివేత పనులు గత వారం ప్రారంభమయ్యాయి ఆ పనులు ఇప్పటికే పూర్తి కావాల్సి ఉండగా.. ఆ పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.. గండిపూడ్చివేత పనులు జరుగుతున్న తీరును పరిశీలించిన మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లే గండి పూడ్చివేత పనులు ఆలస్యం అవుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పటికైనా పనులు త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

## విద్యాశాఖకు మంత్రి లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్సీ ఫలితాల విడుదలపై చేస్తున్న జాప్యం విషయమై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రశ్నించారు. అసలు ఈ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు ఎవరు...? ఆయన ఏ ప్రపంచంలో సేదతీరుతున్నారు..? విద్యాశాఖ మంత్రి లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే ఫైర్ అయ్యారు. ఉపాధ్యాయుల అవసరం ఉందంటూ హడావుడిగా పరీక్షలు నిర్వహించిన ప్రభుత్వం.. ఇప్పుడు ఫలితాలు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు.

తెలంగాణ ప్రభుత్వం ఆగమేఘాల మీద డీఎస్సీ పరీక్షలు జూలై 18 నుండి ఆగస్టు 5 వరకు ఆన్‌లైన్ (సీబీటీ) లో నిర్వహించిందని, చాలా మంది అభ్యర్థులు వాయిదా వేయాలని వేడుకున్నా పట్టించుకోలేదని విమర్శించారు. తొందరగా టీచర్ల అవసరముందని ప్రభుత్వం హడావుడిగా పరీక్షలు నిర్వహించిందని ఆరోపించారు.

అంతా ఆన్‌లైన్ పరీక్ష అయినప్పుడు దీనికి సంబంధించిన నియామక భర్తీ ప్రక్రియ ఎందుకు నత్త నడకన సాగుతోంది అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అభ్యర్థులకు ఫలితాలు తొందరగా ఇచ్చి, జనరల్ ర్యాంకింగ్స్ ప్రకటించి, నియామక పత్రాలు అందజేస్తే వారు త్వరగా బడులకు వెళ్లి పిల్లలకు పాఠాలు బోధిస్తారని ఆయన తెలిపారు. వారం రోజుల్లో డీఎస్సీ ఫలితాలు విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారని, అలాగే సెప్టెంబర్ 5వ తేదీ వరకు నియామకాలు చేపడుతామని కూడా హామీ ఇచ్చారని... కానీ అమలుకు నోచుకోవడం లేదని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. రాష్ట్ర ఖజానాలోని సొమ్మును కొడంగల్, ఢిల్లీకి తరలించినట్లు అనిపిస్తుందని పేర్కొన్నారు. అందుకే జీతాలకు డబ్బులేక, గురుకుల టీచర్లకే ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. ఇక డీఎస్సీ టీచర్లకు ఎక్కడ్నుంచి తీసుకొచ్చి ఇవ్వాలనే ధోరణిలో ప్రభుత్వం ఉందన్నారు. హైడ్రా పేరుతో అందరి దృష్టి మళ్లించి, వచ్చే ఏడాది నియామక పత్రాలు ఇవ్వాలని కాంగ్రెస్ సర్కార్ కుట్ర చేస్తున్నట్లు అనిపిస్తుందని ఆయన తెలిపారు.

## వైసీపీకి ఊహించని దెబ్బ.. రాజ్యసభ సభ్యత్వానికి ఆర్.కృష్ణయ్య రాజీనామా

- మొదటి పేజీ తరువాయి

ఉండగా ఆర్.కృష్ణయ్య రాజ్యసభకు ఎన్నిక కావడం గమనార్హం. రాజ్యసభ ఎంపీగా ఆయన పదవీ కాలం సుమారు నాలుగేళ్లు ఉన్నప్పటికీ ఆయన రాజీనామా చేశారు. ఆర్.కృష్ణయ్య రాజకీయంగా కూడా కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైసీపీ నుంచి రాజ్యసభ ఎంపీలుగా ఎన్నికైన మోపిదేవి, బీద మస్తాన్ రావు కూడా ఇప్పటికే రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణలోని వికారాబాద్ జిల్లాకు చెందిన ఆర్.కృష్ణయ్య 2014లో ఎల్బీనగర్ నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. గత 35 ఏళ్లుగా బీసీ ఉద్యమ నేతగా కీలక పాత్ర పోషించారు. ఇదిలా ఉండగా.. ఏపీలో 2024లో అధికారం కోల్పోయిన వైసీపీకి ఇటీవల షాకుల మీద షాకులు తగులుతున్నాయి. బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను వైసీపీకి ఇటీవల గుడ్ బై చెప్పి జనసేనలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే ఈ ఇద్దరూ పవన్‌తో భేటీ అయ్యారు. తాజాగా రాజ్యసభ సభ్యత్వానికి ఆర్.కృష్ణయ్య కూడా రాజీనామా చేయడంతో వైసీపీలో కలకలం రేగింది.

## శ్రీలంక కొత్త ప్రధానిగా హరిణి అమరసూర్య ప్రమాణం

శ్రీలంక కొత్త ప్రధానిగా 54 ఏళ్ల హరిణి అమరసూర్య నియమితులయ్యారు. ఈరోజు ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. నేషనల్ పీపుల్స్ పవర్‌కు చెందిన 54 ఏళ్ల హరిణి అమరసూర్యతో ఆ దేశాధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ప్రమాణ స్వీకారం చేయించారు. మరో ఇద్దరిని కేబినెట్ మంత్రులుగా నియమించారు. సిరిమావో బండారు నాయకే తర్వాత శ్రీలంకలో ప్రధాని పదవి చేపట్టిన మహిళా నేత హరిణి అమరసూర్య కావడం గమనార్హం. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన హరిణికి న్యాయ, విద్య, కార్మిక, పరిశ్రమలు, శాస్త్ర సాంకేతిక శాఖ, ఆరోగ్యం, పెట్టుబడులు వంటి కీలక శాఖలను కేటాయించారు. అధ్యక్ష ఎన్నికల అనంతరం అధికార మార్పిడిలో భాగంగా దినేశ్ గుణవర్ధన తన ప్రధాని పదవికి నిన్న రాజీనామా చేశారు. శ్రీలంకలో హక్కుల కార్యకర్తగా, యూనివర్సిటీ అధ్యాపకురాలిగా గుర్తింపు పొందిన హరిణి ఆ దేశ మూడో మహిళా ప్రధానిగా చరిత్రను సృష్టించారు. సిరిమావో బండారునాయకే, చంద్రికా కుమారతుంగ తర్వాత మరో మహిళ శ్రీలంక ప్రధాని పీఠం అధిష్ఠించడం ఇదే ప్రథమం.

## ఇకపై ఎక్కడా ఆక్రమణలు జరగొద్దు

- మొదటి పేజీ తరువాయి

"అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణను బాధ్యతగా చేపట్టాలి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని కాపాడుకోవాలి. ఇకపై చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలి. అదే సమయంలో నిజమైన, అర్హులైన పేదలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి. పాత బస్తీ మెట్రో విస్తరణ పనులను వేగంగా చేపట్టాలి. మెట్రో మార్గాలకు సంబంధించిన భూసేకరణ, ఇతర అడ్డంకులుంటే వాటిపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి, పరిష్కరించాలి" అని సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట సహా మెట్రో విస్తరణకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రికి వివరించారు.

## సిట్ అధిపతిగా సర్వశ్రేష్ఠ త్రిపాఠి

- మొదటి పేజీ తరువాయి

ఇతర అక్రమాలు, అధికార దుర్వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న సిట్ అధిపతిగా.. గుంటూరు ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని రాష్ట్ర ప్రభుత్వం నియమించనుంది. సభ్యులుగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టీ, వైఎస్సార్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజుతో పాటు మరికొంతమంది డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లకు చోటు కల్పించనుంది. గోపీనాథ్ జెట్టీ గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. హర్షవర్ధన్‌రాజుకు తిరుపతి ఎస్పీగా పనిచేసిన అనుభవముంది. దీంతో సిట్‌లో వీరి నియామకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదముద్ర వేశారు. సిట్ దర్యాప్తులో తేల్చాల్సిన అంశాలకు సంబంధించిన టెర్మ్ ఆఫ్ రిఫరెన్స్ వివరాలు సిద్ధం చేశారు. వీటన్నింటితో అధికారిక ఉత్తర్వులు విడుదల కావాల్సి ఉంది.

## జగన్.. తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత మీకు లేదా?

- మొదటి పేజీ తరువాయి

డిక్లరేషన్ ఇవ్వాలి. అలా డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత జగన్‌కు లేదా? సంప్రదాయాన్ని గౌరవించకపోతే తిరుమల ఎందుకు వెళ్లాలి? మీకు అధికారం ఇచ్చింది సంప్రదాయాలకు విరుద్ధంగా పని చేయడానికి కాదు. అది అడిగితే బూతులు తిట్టారు. వైకాపా హయాంలో జరిగిన ఘటనల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారు. రథం కాలిపోతే.. ఏముందీ తేనెటీగలు వచ్చాయి అన్నారు. తిరుమల పోటులో అగ్ని ప్రమాదం జరిగితే ఏమవుతుందని వ్యాఖ్యానించారు. ఇలా నిర్లక్ష్యంగా ప్రవర్తించి మనోభావాలు దెబ్బతీశారు. అందుకే భగవంతుడికి అందరం క్షమాపణ చెప్పాలి. ఇక ఆయనే చూసుకుంటాడు. అపచారం చేసి ఆ అబద్ధాలను నిజాలుగా చేయాలని చూడటం స్వామి ద్రోహం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# భద్రాచలం సమస్యలపై మరో పోరాటం తప్పదు.

- ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాల్సిందే.
- ప్రభుత్వ భూముల పరిరక్షణ కై భద్రాచలంలో కూడా హైడ్రా ను అమలు చేయాలి.
- ఏజెన్సీ ప్రాంత గిరిజనులు మోసపోతున్నారు.
- పోలవరం నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీని అందించాలి.
- భద్రాచలం నియోజకవర్గం కోఆర్డినేటర్ లుగా పూనెం ప్రదీప్ కుమార్, ఆర్ రామారావు ల నియామకం.
- టీజేఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 24:** భద్రాచలం నియోజకవర్గం లో ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో టిజెఎస్ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలు నిర్వహించనున్నట్లు టి జె ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు తెలిపారు. మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా భద్రాచలం విచ్చేసిన ఆయన తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమ నాయకులు తిప్పన సిద్ధులు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాల్సిందేనని స్పష్టం చేశారు. ఐదు గ్రామ పంచాయతీల తోనే భద్రాచలం అభివృద్ధి ముడిపడి ఉందని అన్నారు. ఈ విషయంపై ఇరు తెలుగు రాష్ట్ర ముఖ్య మంత్రులు అంగీకారానికి రావాలని ఆయన కోరారు. గ్రామ పంచాయతీల విలీనం ద్వారా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భూములు తిరిగి తెలంగాణలో కలపడం వలన ఆలయ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఆయన ఆకాంక్షించారు. భద్రాచలం నుండి పర్ణశాల వెళ్లాలంటే రెండుసార్లు ఆంధ్ర సరిహద్దులను దాటాల్సి ఉంటుందని దీంతో సరే హద్దు సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచల పట్టణంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు కబ్జా కు గురయ్యాయని, హైదరాబాద్ తరహాలోనే భద్రాచలంలో కూడా హైడ్రాను పటిష్టంగా అమలు అమలు చేసి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో 1/70, పిసా, వాల్టా చట్టాలను అధికారులు అమలు చేయడం లేదని విమర్శించారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని, ఏజెన్సీ ఏరియాలో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తూనే వారి హక్కుల పరిరక్షణకై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. పోలవరం నిర్మాణంతో ఆదివాసీలు తమ ఉనికిని కోల్పోతున్నారని అడవి తో మమేకమైన వారి జీవనం ప్రశ్నార్థకమైందని ఆయన అన్నారు. పోలవరం నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీని అందించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఏర్పాటుచేసిన ఇసుక రీచ్ లను గిరిజనేతరులు బినామీ పేర్లతో చేజిక్కించుకొని గిరిజన చట్టాలను తుంగలో తొక్కిఇష్టాను సారంగా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని, వీరి చేతిలో అమాయకులైన ఆదివాసీలు మోసపోతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఇసుక దోపిడి భారీగా జరిగిందని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు పరచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. జగన్నాథపురం నుండి భద్రాచలం వరకు సింగిల్ రోడ్డు గా ఉన్న రహదారి ని జాతీయ రహదారిగా మార్చి అంతర్రాష్ట్ర సరిహద్దులకు మెరుగైన రవాణా సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో టీజేఎస్ ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలను నిర్వహించనున్నట్లు వివరించారు. అనంతరం టీఎస్ భద్రాచలం నియోజకవర్గం కో ఆర్డినేటర్లుగా పూనెం ప్రదీప్ కుమార్, ఆర్ రామారావును నియమించి టీజేఎస్ సభ్యత్వ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవదానం, ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జ్ బెల్లంకొండ నాగేశ్వరరావు, పినపాక నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మూల నాగిరెడ్డి, టీజెఎస్ రాష్ట్ర నాయకులు నబి సాహెబ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో అప్రెంటిస్ షిప్ గడువు పొడిగింపు.

డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 24,** సింగరేణి యాజమాన్యం 2024-25 సంవత్సరంలో వివిధ ట్రేడ్ లు ఐటిఐ (ఎసి సివిటి) అభ్యర్థులకు సంవత్సర కాలం వ్యవధి తో కూడిన అప్రెంటిసిప్ షిప్ కొరకు మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్ మరియు ఎంటర్ ప్రిన్యూర్ షిప్ (ఎం ఎస్ డి ఈ) వారు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ముందుగా నిర్ణయించ బడిన 23 సెప్టెంబర్ .2024 తేదీని అభ్యర్థుల సౌకర్యార్థం ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించడమైనది. కావున, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, టర్నర్, మోటార్ వెహికిల్ మెకానిక్, డ్రాఫ్ట్ మెన్ శిక్షణకు గాను ధరఖాస్తులను ఇంతవరకు అందజేయని అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ లోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని, అక్టోబర్ 1వ తేదీ వరకు మణుగూరు ఏరియాలోని ఎంవిటిసి కార్యాలయంలో తమ దరఖాస్తుల యొక్క హార్డ్ కాపీని అందజేయడం ద్వారా ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని డిజిఎం (పర్సనల్) మరియు అధికార ప్రతినిధి ఎస్ రమేష్ తెలియజేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత నివ్వాలి.

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 24,** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యత నివ్వాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సూచించారు. జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. కోర్టు ఆవరణలో ఉన్న చెత్తను న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తొలగించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని ఆయనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ను నిర్వహించుకోవడం మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, ఏపీపీలు పివిడి లక్ష్మి, ఎన్.లావణ్య, విశ్వశాంతి, నాగలక్ష్మి, లాడ్స్ ఊట్కూరు పురుషోత్తమరావు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్య నారాయణ, ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వరరావు, ఏపూరి బాబురావు, కటికం పుల్లయ్య అనుబ్రోలు రాంప్రసాదరావు, పిట్టల రామారావు, మల్లెల ఉషారాణి, మెండు రాజమల్లు, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఉద్యోగులు రామిశెట్టి రమేష్, లగడపాటి సురేష్, మీనా కుమారి, ప్రమీల, కృష్ణకుమారి, యాధా రమణ, దీకొండ రవి, ఉష, సిస్టమ్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిసి ఎమ్మెస్ కే వాస్ సంస్థ ఆధ్వర్యంలో ఘన ద్రవ పదార్థాలపై అవగాహన కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 24,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఐటిసి బంగారు భవిష్యత్ వాష్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, ఎంపీ డబ్ల్యులకు ఘన ద్రవ పదార్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీఓ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఐటిసి ఎం.ఎస్.కె వాష్ సంస్థ వారు మాట్లాడుతూ ఘన ద్రవ పదార్థాల నిర్వహణపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు కచ్చితంగా ఉండాలని తడి పొడి చెత్త వేరు చేయడం అదేవిధంగా పారిశుద్ధ్యని కి సంబంధించిన పనులు కచ్చితంగా నిర్వర్తించాలని వారు తెలియజేశారు.గ్రామీణ నీరు మరియు మల వ్యర్థాల నిర్వహణ పై అవగాహన కల్పిస్తూ గ్రే వాటర్ బ్లాక్ వాటర్ గురించి వివరించడం జరిగింది.గ్రే వాటర్ నిర్వహించకపోతే వచ్చే సమస్యల గురించి అదే విధంగా వాటి ప్రయోజనాల గురించి గ్రే వాటర్ ను 60 శాతం మంచి నీటిగా మారుతుందని తెలియజేశారు.అదేవిధంగా నీటి వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఉత్పత్తి అయ్యే గ్రే వాటర్ పరిమాణాన్ని తగ్గించడం శుద్ధిచేసిన గ్రే వాటర్ ను నీటిపారుదల వాహనాలను శుభ్రపరచడం లేదా పరిశ్రామిక వినియోగం వంటి కార్యకలాపాల కోసం ఉపయోగించడం శుద్ధిచేసిన గ్రేవార్డను తాగకూడదు గ్రే వాటర్ను భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలాలను పెంచుకోవచ్చని తెలియజేశారు.సోక్ పిట్ ప్లాన్ నమూనా లీచ్ పిట్ ప్లాన్ నమూనా కమ్యూనిటీ సోప్ పిట్ నమూనా మలవేర్థాల నిర్వహణ రెండు గుంతల మరుగుదొడ్డి ఒక గుంతను రెండు గుంతలు గా మార్చే విధానంపై అవగాహన ఇవ్వడం జరిగినది.అనంతరం వాటికి సంబంధించిన ఐఇసి పంపిణీ చేశారు. అదేవిధంగా ఆర్థిక అక్షరాస్యతపై వెల్ బీయింగ్ వేస్ట్ కలెక్టర్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామకృష్ణ, ఏపీవో సుకన్య ,ఐటిసి ఎమ్మెస్ కే వాష్ ప్రోగ్రాం పిఓ గీత ,సాగర్ వాష్ ప్రోగ్రాం ఏపీఓ సునీల్ బాబు , వెంకటేశ్వర్లు వెంకటరావు రాజ్ కుమార్ ప్రమోదు ప్రసాదు సాంబ సందీప్ జంపరాజు పంచాయతీల కార్యదర్శిలు మల్టీపర్పస్ వర్కర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ నృత్యంలో కూచపూడిది అగ్రస్థానం.

- డాక్టర్ మట్టా దయానంద్.
- కూచిపూడి డాన్సర్లకు సర్టిఫికెట్స్ అందజేత.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**మన తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లోని కృష్ణాజిల్లా కూచపూడిలో

పుట్టిన శాస్త్రీయ నృత్యం కూచిపూడి. కూచిపూడి గ్రామం పేరు మీదగా ఈ నృత్యానికి ఆ పేరు వచ్చింది. భారతీయ శాస్త్రీయ నృత్యాలలో కూచిపూడి అగ్ర స్థానంలో నిలిచిందని ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ . మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు.

వెంపాటి మోహన్రావు కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో కూచిపూడిలో శిక్షణ ఇస్తున్నారు.

ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులకు నాట్యాచారిని అనూష ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ అందజేశారు.

విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్. దయానంద్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ

కూచపూడి భారతదేశానికి చెందిన ప్రాచీన నృత్యం.

కూచిపూడి నృత్యం అందమైన నటన, అభినయం, గీతాల మేళవింపు అని కొనియాడారు.

ప్రిన్సిపల్ నాగేశ్వరరావు , అనూష మాట్లాడుతూ కూచపూడి నృత్యం హిందూ దేవతల కథలను ప్రదర్శిస్తుంది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు కావడం ద్వారా కూచపూడి నృత్యం విశ్వ వ్యాప్తం అయిందని పేర్కొన్నారు. 10 నెలల క్రితం విశ్వశాంతి వేదికగా సత్తుపల్లిలో నాట్య చారిని అనూష మాస్టర్ ఆధ్వర్యంలో కూచపూడి నృత్య శిక్షణ ప్రారంభమైంది.

ఈ 10 నెలల వ్యవధిలో ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు కాకినాడ ,ఏలూరు, హైదరాబాద్ తదితర నగరాల్లో అద్భుత ప్రదర్శనలు ఇవ్వడం ద్వారా సత్తుపల్లికి వన్నె తెచ్చారని మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో డాన్సర్స్ , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 24,** విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవలో కూడా ముందుండాలని పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మజ కోరారు మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం దినోత్సవంను ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని తద్వారా వారు సమాజంలో ఉన్నటువంటి రుగ్మతలను రూపుమాపాలని తెలియజేశారు. ఎన్ ఎస్ ఎస్ మాజీ జిల్లా అధికారి డాక్టర్ ఏ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ డేను మనము ప్రతి సంవత్సరం సెప్టెంబరు 24వ తేదీన జరుపుకోవడం జరుగుతుందని దీనిని 1969 సంవత్సరంలో జాతిపిత మహాత్మా గాంధీ శతజయంతి సందర్భంగా ప్రవేశ పెట్టడం జరిగిందని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ లోగోలో ఉన్నటువంటి చక్రం ఒడిస్సా లోని కోణార్క్ సూర్య దేవాలయానికి సంబంధించిన రథ చక్రం అని దీనిలో 8 ఆకులు ఉంటాయని ఎనిమిది ఆకులు ఒక్కొక్కటి మూడు జాములు తో సమానమని ఆ విధంగా 24 గంటలు వస్తుందని అనగా ప్రతి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ 24 గంటలు సమాజం యొక్క సేవలో ఉండాలని దాని అర్థం తెలియజేశారు. అదే విధంగా లోగో లో ఉన్నటువంటి ఎరుపు రంగు యువత యొక్క రక్తాన్ని తెలియజేస్తుందని వారు ఉడికే రక్తంతో ఉత్సాహంగా ఉంటారని వారు ఏ పనైనా అవలీలగా చేగులుతారని ఉత్సాహంతో చేయగలుగుతారని తెలియజేయడం జరిగింది మిగిలినటువంటి నేవీ బ్లూ రంగు సమాజం యొక్క సంక్షేమం గురించి తెలియజేస్తుందని వివరించడం జరిగింది. ఈ జాతీయ సేవ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం (నాట్ మీ బట్ యు )అనే నినాదంతో మొదలవుతుందని నేనే కాదు మీరు కూడా ఈ సమాజంలో భాగంగా ఉండాలని ప్రతి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జే మాధవి సీనియర్ అద్యాపకులు టి అరుణకుమారి డి రమేష్ డాక్టర్ స్వరూప రాణి పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు పి శ్రీనివాస్ శ్రీదేవి విమల దీపిక మరియు ఇతర అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొనడం జరిగింది. కార్యక్రమం యొక్క ముగింపులో వ్యాసరచన పోటీలు వకృత్వ పోటీల్లో విజయం సాధించినటు వంటి విద్యార్థి విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## అంబేద్కర్ నగర్ తిరు హృదయ దేవాలయ వార్షికోత్సవ వేడుక



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో నిర్మించిన మౌంట్ కార్మెల్ చర్చ్ తిరు హృదయ దేవాలయ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విచారణ గురువులు ఆహ్వానం మేరకు ప్రధాన అర్చకులుగా రెవ"ఫాదర్ అగస్టిన్ సహాయక గురువులుగా రెవ"ఫాదర్ అజయ్, రెవ" ఫాదర్ తంబి, రెవ"ఫాదర్ సురేష్ హాజరై చర్చి వార్షికోత్సవ పండుగను ప్రార్థనలో నడిపించారు. గురువులకు సంఘ యువతులు కోలాట నృత్యాలతో క్రైస్తవ గీతాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేడుకకు హాజరైన గురువులను సత్కరించి ప్రేమ విందులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సుపీరియర్ రెవ" ఫాదర్ కృప, విచారణ సహాయ గురువులు రెవ"ఫాదర్ జార్నేష్, కన్యకా స్త్రీలు (సిస్టర్స్) సంఘ పెద్దలు, అధిక సంఖ్యలో సంఘస్తులు పాల్గొన్నారు.

## ఇళ్ళుకాలిన భాదితులను పరామర్శించిన బట్టా విజయ్ గాంధీ, యడమకంటి సుధాకర్ రెడ్డి.

- ఇంటి రేకుల నిర్మాణముకై రూ 10విువేల ఆర్థిక సాయం అందజేత.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 24,**బూర్గంపహాడ్ మండల పరిధిలోని బత్తుల నగర్ వాస్తవ్యులు సోడే వెంకటేష్ నివసిస్తున్న ఇళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన చెలరేగిన మంటల్లో పూర్తిస్థాయిలో దగ్ధమై, కుటుంబం నిరాశ్రయులయిన నేపథ్యంలో నియోజకవర్గ శాసనసభ్యులు- ప్రియతమ నాయకులు పాయం వెంకటేశ్వర్లు" సూచనల మేరకు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి తాత్కాలిక షెడ్ నిర్మాణముకై 10 వేలు ఆర్థిక సహాయం అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్ గాంధీ" మరియు యడమకంటి సుధాకర్ రెడ్డి.

ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఉప సర్పంచ్ సొందే గోవింద్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు నిమ్మల హరీష్ యాదవ్- స్థానిక గ్రామస్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# (యు ఎస్ ఎఫ్ డి ఏ) తనిఖీని జీరో అబ్జర్వేషన్ తో విజయవంతంగా క్లియర్ చేసిన బొటానిక్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్




సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) సెప్టెంబర్ 24 బొటానిక్ హెల్త్ కేర్ (యూఎస్ ఎఫ్ డి ఎ) తనిఖీని జీరో అబ్జర్వేషన్లతో విజయవంతంగా క్లియర్ చేసినట్లు కంపెనీ సీఈవో డాక్టర్ ఎస్ విజయ కుమార్ తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ తాళ్ళసింగారం లో ఉన్న బొటానిక్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో (యూఎస్ ఎఫ్ డి ఎ) అధికారులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ జీరో అబ్జర్వేషన్లతో విజయవంతంగా క్లియర్ చేసినందుకు పరిశ్రమను అధికారులు మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ..షార్ట్ నోటీసుతో కంపెనీ ఎదుర్కొన్న తొలి (యు ఎస్ ఎఫ్ డి ఎ) ఆడిట్ ఇదని తెలిపారు. అత్యున్నత ప్రమాణాలు, నిబంధనలకు లోబడి ఉండాలనే మా నిబద్ధతకు ఇది నైతిక విజయాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ అద్భుతమైన మైలురాయిని సాధించినందుకు పరిశ్రమ బృందాన్ని, పరిశ్రమ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఎస్ ఆర్ శాస్త్రి అభినందించారు.బొటానిక్ హెల్త్కేర్ ఔషధ మూలికలు మరియు సుగంధ ద్రవ్యాలతో సహా ఆర్గానిక్ బొటానికల్స్ నుండి పొందిన అధిక-నాణ్యత సారాలను తయారు చేయడం మా యొక్క పరిశ్రమ ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ పదార్థాలు ప్రముఖ ఆరోగ్య ఉత్పత్తులు, సహజ ఆహార రంగులు, ఆయుర్వేద బొటానికల్ ఎక్స్ ట్రాక్టులు మరియు సౌందర్య సాధనాలలో ప్రపంచవ్యాప్తంగా ఉపయోగపడుతుండడం మా యొక్క పరిశ్రమకు గర్వకారణమని తెలియజేశారు. మునుముందు బొటానిక్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మా యొక్క పరిశ్రమ ద్వారా మంచి విజయాలను సాధిస్తామని ఆరోగ్య ఉత్పత్తులను పెంపొందిస్తామని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ ఎస్ జి కిన్ని, డాక్టర్ సాజీ వాసుదేవన్, ఎన్ కృష్ణమూర్తి, ఏ శ్రీరామ రెడ్డి, సెంథిల్ కుమార్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ బహుమతులను సాధించిన విద్యార్థిని శ్లోక కిరణ్.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.ఖమ్మం జిల్లా రోలర్ స్కేటింగ్ చాంపియన్ షిప్ 2024 వారి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో జిల్లా స్కేటింగ్ కాంపిటేషన్స్ నిర్వహించారు. ఈ పోటీలలో సాయిస్ఫూర్తి డి.ఎ.వి స్కూల్ విద్యార్థిని ఘన విజయం సాదించారు.

ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ తణుకు శేష సాయి శ్రీ మాట్లాడుతూ విద్యార్థిని శ్లోక కిరణ్ అండర్ 7-9 కాడెట్ రింక్-4.1 లాప్ (200మీ) విభాగంలో సిల్వర్ మెడల్, రోడ్.3 (100మీ) విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయిలో జరిగే రోలర్ స్కేటింగ్ పోటీలకు సెలక్ట్ అయ్యిందని తెలిపారు.

శ్లోకా తండ్రి కిరణ్ సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేయుచున్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల నివాసం కోల్పోయిన వారికి అర్థం సహాయం.

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 24.**
విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల యొక్క నివాస గృహము దగ్ధమైపోయి నిరాశ్రయులైన పోడియం సురేష్ కుటుంబానికి ఐటీడీఏ ట్రైబల్ రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.
మంగళవారం తన ఛాంబర్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం, మంగవాయి భడవ గ్రామంకు చెందిన పోడియం సురేష్, సావిత్రి దంపతులు, తమకున్న కొద్దిపాటి పొలంలో వ్యవసాయం మరియు కూలి పనులు చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించు కు నేవారాని, తన రోజు వారి కూలీ పనులు మరియు వ్యవసాయం చేసుకోవడానికి పొలం పనులకు వెళ్ళగా అనుకోకుండా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఇల్లు పూర్తిగా దగ్ధమై కుటుంబం అంతా నిలువ నీడ లేక నిరాశ్రయులైనరని ఆయన అన్నారు. తమ కుటుంబానికి మరియు పిల్లలకు ఇల్లు కట్టుకోవడానికి తన వద్ద ఆర్థిక స్తోమత లేదని, తన కుటుంబాన్ని ఆదుకోవాలని అర్జీ పెట్టుకోగా, ఐటీడీఏ ట్రైబల్ రిలీఫ్ ఫండ్ నుంచి 25 వేల రూపాయల చెక్కును పోడియం సురేష్ కు అందించి వసతి ఏర్పాటు చేసుకోవాలని పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్ భాస్కర్ మరియు పోడియం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల కు లాభాల వాటా సాధించిన ఘనత ఏఐటియు సీ దే...

- కార్మిక హక్కులు కాపాడేది ఏఐటీయూసీ మాత్రమే.
- కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాట తెచ్చింది ఏ ఐ టి యుసి.
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరివి రాజ్ కుమార్.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.
సింగరేణిలో లాభాల వాటా పర్మినెంట్ కార్మికులకు 1998లో కామ్రేడ్ మహేంద్ర నాయకత్వంలో 10 శాతం లాభాల వాటా సాధించిన ఘనత ఏఐటియుసిదని అప్పటినుండి ఇప్పటివరకు 33 శాతం వరకు సింగరేణి కార్మికులకు లాభాల వాటా సాధించిన ఏకైక సంఘం ఏఐటియుసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ మాత్రమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్ కుమార్ అన్నారు .
సత్తుపల్లి జేవిఆర్ఓసి లో ధారా భీమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మిక హక్కుల కోసం సింగరేణి పరిరక్షణ కోసం సింగరేణి కాలనీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కార్మిక సంఘం ఎంతోమంది నాయకులని పోగొట్టుకుందని దేవుడు శేషగిరిరావు గిరి ప్రసాద్ కొమరయ్య నరసయ్య భాస్కర రావు బుల్లి ఎద్దుల ఆనందం మహేంద్ర లాంటి ఎందరో త్యాగధనుల పోరాటంతో ఈ సింగరేణి సంస్థను కాపాడుకోవడం జరిగిందని వారి యొక్క స్ఫూర్తితో వారు చూపించిన మార్గంలోనే ఎర్రజెండా నాయకత్వన సింగరేణి హక్కుల కోసం సింగరేణి కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతామని కామ్రేడ్ కొరివి రాజ్ కుమార్ అన్నారు లాభాల వాటా గురించి అవాకులు చవాకులు పేలుతున్నటువంటి టిఆర్ఎస్ టీబీజీకేఎస్ నాయకులకు లాభాల వాటా గురించి అడిగి హక్కు ఉందా ఆయన ప్రశ్నించారు సింగరేణి 30 వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి సింగరేణి సర్వం ముంచిన టిఆర్ఎస్ నాయకులు ఇవాళ లాభాల వాటా గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వెలిసినట్టుగా ఉందని ఆయన విమర్శించారు. వచ్చినటువంటి నికర ఆదాయంలో నుండి లాభాలు వాటాను తీసుకొచ్చి ఒక్కొక్క కార్మికుడికి 33% వచ్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సింగరేణి చైర్మన్ తో చర్చించి ఈ సింగరేణి సంస్థను కాపాడుకుంటూ సింగరేణి కార్మికుల హక్కులను కూడా కాపాడే దానికోసమే నాడు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేస్తున్నటువంటి ప్రయత్నానికి ప్రతి కార్మికుడు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు సింగరేణి కార్మికుడి పెన్షన్ కూడా ఏఐటీ యుసీ సాధించిందని సింగరేణి కార్మికుల సొంత ఇంటి పథకంలో దాన్ని కూడా ముందుకు తీసుకొచ్చి ప్రతి కార్మికుడు దిగిపోయే నాటికి సొంత ఇంట్లో ఉండే విధంగా చర్యలు చేపట్టడం కోసం ఇప్పటికే సింగరేణి చైర్మన్ తో మాట్లాడటం జరిగిందని కారణంగా దాన్ని తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు అదేవిధంగా కాంట్రాక్టు కార్మికులు సింగరేణిలో వేలాది మంది కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారని వారి యొక్క బతుకులు అస్తవ్యస్తంగా ఉన్నాయని వారికి కూడా జీతాలు పెంచే విధంగా కృషి చేయాలని దానికి కావలసినటువంటి జీవని 22 జీవో ద్వారా అందించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సింగరేణి చైర్మన్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తో చర్చించి వారికి ఒక వేతనాలు పెరిగే విధంగా చర్యలు తీసుకున్నందుకు ఏఐటిసి ప్రయత్నిస్తుందని వారికి కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్నందున లాభాల వాటాలో వారికి కూడా వారికి కూడా ఇవ్వాలని చర్చించి ఒక్కొక్క కార్మికుడికి 5000 రూపాయలు లాభాలు వాట ఇచ్చే విధంగా ఏఐటీయూసీ నాయకత్వం తీసుకురావడం జరిగిందని సింగరేణిలో ఏ కార్మికుడైన సింగరేణిలో ఏ చట్టమైన వచ్చిందంటే అది ఏఐటిసి పోరాట ఫలితమే అని సింగరేణి కార్మికుల్ని సింగరేణి సింగరేణి చట్టాలు హక్కుల్ని కాపాడుకోవడం కోసం ఏఐటిసి నిరంతరం పోరాడుతుందని ఏఐటిసి నిర్వహించే పోరాటాల్లో కార్మికులు సంఘాలకు తీర్థంగా కలిసి రావాలని రాజకుమార్ పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ జి వీరస్వామి సెంట్రల్ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య బ్రాంచ్ నాయకులు ఎస్ సుధాకర్ బ్రాంచ్ కార్యదర్శి ధారా భీమయ్య ఉపాధ్యక్షులు జి నరసింహారావు ఫిట్ కార్యదర్శి సూర్యప్రకాష్ కవిత వెంకటేశ్వర్లు ఉపేంద్ర చారి కంటి శ్రీనివాస్ డి నరసింహారావు కోన వెంకటేశ్వర్లు ఎం వెంకటేశ్వర్లు మల్లికార్జున్ వీరభద్రం సుధాకర్ భారత్ శ్రీనివాస్ వినయ్ ఆర్ సురేష్ సందీప్ కోటి బాలసుబ్రమణ్యం పాషా మురళి శ్రీనివాస్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్...

ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఇంటిని సర్వే చేయాలి......రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి








సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 24:పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు.మంగళవారం నాడు ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమీక్షించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని, బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా ప్రతి ఇల్లు సర్వే చేయాలని,ఓటరు జాబితా సవరణపై,యాప్ వినియోగంపై బూత్ లెవెల్ ఆఫీసర్లకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని, ఫామ్ 6, 7, 8 దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చూడాలని తెలిపారు.ఎ.ఆర్.ఓ లు, ఎ.ఇ.ఆర్.ఓ లు ప్రతి పోలింగ్ స్టేషన్ ను నిర్ణీత సమయంలో తనిఖీ చేయాలని సూచించారు.సర్వేలో కుటుంబాల వివరాలు, అడ్రస్ లు సరిగా పరిశీలించాలని, ఫోటోలు, అడ్రసులను,కొత్త పోలింగ్ కేంద్రాలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బూత్ లెవల్ అసిస్టెంట్లను నియమించేలా రాజకీయ పార్టీలకు తెలుపాలని, డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితాలను రాజకీయ పార్టీలకు అందించాలని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసే పోలింగ్ స్టేషన్లను విజిట్ చేసి వివరాలు తెలుపాలని అన్నారు. తేదీ. 01-01-2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే ప్రతి ఒక్కరిని ముందస్తుగానే గుర్తించి ఓటరు నమోదు చేపట్టాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. బెన్ షాలోమ్, భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి అమరేందర్, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తహసీల్దార్ సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషి ఫలితంగానే గంధమల చెరువుకు నీరు: సుంకే ప్రసాద్

సి కే న్యూస్(సంపత్) సెప్టెంబర్24:ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషి ఫలితంగానే ఆలేరు నియోజకవర్గం లో అతి పెద్దదైన గంధమల చెరువు నిండి అలుగు పోస్తుందని కాంగ్రెస్ నాయకులు సుంకే ప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అనడానికి గంధమల చెరువు ఉదాహరణ అని వర్షాలు లేక తీవ ఇబ్బందుల్లో ఉన్న రైతుల కష్టాలను చూసి,రైతు బిడ్డ అయిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి తో మాట్లాడి. మల్లన్న సాగర్ నుంచి వచ్చే జలాలను గంధమలకు మళ్లించి చెరువును నింపడంతో యాదగిరిగుట్ట,రాజాపేట,ఆలేరు మండల ప్రజలు రైతాంగమంతా ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు.

## ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ సమావేశాలను జయప్రదం చేయండి.

టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 24,** ఈనెల 28, 29, 30 తేదీలలో ఐ ఎఫ్ డబ్ల్యూ జె జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ లోని మధుర ( బృందావన్)లో జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి పిలుపు నిచ్చారు. జాతీయ సదస్సు ను విజయవంతం కోరుతూ మంగళవారం దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో జరిగిన యూనియన్ సమావేశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ ఎఫ్ డబ్ల్యూ జే జర్నలిస్ట్ యూనియన్ కి అనుబంధ సంఘంగా కొనసాగుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ జాతీయ, రాష్ట్ర, జిల్లా బాధ్యులు అధిక సంఖ్యలో జాతీయ మహాసభలకు హాజరు కావాలన్నారు. జాతీయ మహాసభలలో నేషనల్ కన్ఫడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్, న్యూస్ ఏజెన్సీస్, ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం కూడా జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సమావేశాలలో చర్చించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను మీడియా కౌన్సిల్ గా మార్పు, డిజిటల్ మీడియా సోషల్ మీడియా ఎదుర్కొంటున్న సమస్యలు, జాతీయ పెన్షన్ విధానం, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర అంశాలను చర్చించడం జరుగుతుందన్నారు. జాతీయ సమావేశాలు విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పూదోట సూరిబాబు, గుండె బోయిన వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు డి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు తోట మల్ల రమణ మూర్తి, నాయకులు పుష్పగిరి, అలవాల రాజా, వై గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**బంగారం. వెండి. నగదు బీరువా పగలగొట్టి చోరీ చేసిన దొంగలు**

**బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 24:తెలిసిన సమాచారం మేరకు చౌటపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు తన పొలం వద్దకు ఉదయం ఇంటికి తాళం వేసి వెళ్లగా తన పనులు ముగించుకొని 11 గం లకు ఇంటికి వచ్చి ఇంటికి వేసిన తాళం తీయడానికి అతను పెట్టిన తాళపు చెవి పెట్టిన దగ్గర లేకపోవడంతో ఇంట్లో వెదకడం ప్రారంభించగా అది వేరే దగ్గర కనబడగా ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ వెంటనే ఇంటి తాళం తీయాగా లోపల ఉన్న బీరువా తాళం పగలగొట్టి ఉండటం జరిగింది అతనికి అనుమానం వచ్చి వెంటనే బీరువాని పరిశీలించి చూడగా అందులో బంగారు చెవి బుట్టలు వెండి పట్టీలు పదివేలు నగదు దొంగలు అపహరించుకుపోయారని వెంటనే హుటా హుటిన మఠంపల్లి పోలీస్ స్టేషన్లో కుటుంబ యజమాని ఫిర్యాదు చేయడం జరిగిందని పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మండలంలోవరుస దొంగతనలతో ప్రజలు జంకుతున్నారు.

## రాజాపేట . ప్రత్యేక విప్ బీర్ ఐలయ్య ను సత్కరి స్తున్న మేడిశెట్టి సురేష్



సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి రావాలంటూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిశెట్టి సురేష్ మంగళవారం లక్ష్మీ నరసింహా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బిర్లా ఐలయ్య ను కలిసి శ్రీ స్వామివారి పూలమాలలో సత్కరించి అభిషేక లడ్డు ప్రసాదాన్ని అంద జేశారు. బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఆలేరు నియోజవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

# భారీగా 319 కేజీల గంజాయి పట్టివేత..

- రూ. కోటీ విలువ చేసే గంజాయి స్వాధీనం.
- కీలక నిందితులు మునవర్ అలీ, దాత్తు పంచాల అరెస్టు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 24,**
ఆంధ్రా, ఒరిస్సా బార్డర్ నుంచి పెద్ద మొత్తంలో హైదరాబాద్ కు తరలిస్తున్న 319 కేజీల గంజాయిని భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుకునారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ వీబీ కమలాసన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రూ. కోటీ విలువ చేసే గంజాయి వాహనాలను, పది మంది నిందితులను, రెండు కార్లను, మూడు బ్కెకులను, తొమ్మిది సెల్ ఫోన్లను, పది మంది నిందితులను పట్టుకున్నామని తెలిపారు.

కుటుంబంపై గంజాయి నేరాల మరకలు. నిన్న మొన్నటి వరకు తండ్రి సదాయ్య గంజాయి అక్రమ రవాణ కు పాల్పడుతూ జ్కెలుపాల్కెతే.. నేడు భార్య అపర్ణ కుమారుడు నేరళ్ల అఖిల్ గంజాయి అక్రమ రవాణ చేస్తు ఎక్సైజ్ పోలీసులకు పట్టు బడ్డారు.. వీరికి మూడు రాష్ట్రాల్లో ఎన్ని కేసులు పెట్టినా.. గంజాయి అక్రమ రవాణ మార్గంలో ప్రయాణం చేస్తు నేరాలకు పాల్పడుతూ దర్జాగా తిరుగుతున్న మునవర్ అలీని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు.

తీగలాగితే డొంకంతా కదిలినట్లుగా మునవర్ అలీ పట్టుబడిన నిందితుల తో సంబంధం కలిగి ఉండడం కొస మెరుపు. భర్త గంజాయి అలవాటు పడితే.. భార్య మందలించాలి. కొడుకు గంజాయికి అలవాటు పడితే తండ్రి మందాలించాలి. కాని భర్త, భార్య, వారి కొడుకు కుటుంబం అంతా కలిసి గంజాయి వ్యాపారాన్ని కుటుంబ వ్యాపారంగా మార్చుకున్న తీరు అందరిని విస్మయానికి గురి చేసింది.

కొత్తగూడెం జి ల్లా భద్రాచలంలో ఎక్సైజ్ అధికారులు తనిఖీల్లో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకొని పది మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

ఇందులో ప్రధానంగా ఒక కుటుంబం పూర్తిగా గంజాయి విక్రయాల వ్యాపారంగా చేసుకొని జీవిస్తూ గతంలో కూడ పలు నేరాలలో ఉండడం గమర్హనం.

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నేరుళ్ల అపర్ణ , కుమారుడు నేరేళ్ల అఖిల్ అంధ్రా ఒరిస్సా సరిహద్దు నుంచి కారులో 100 కిలలో గంజాయిని తరలిస్తూ తల్లికొడుకులు పట్టుబడడం ఒకంత విస్మయానికి గురి చేస్తుంది. నేరేళ్ల అపర్ణ భర్త నేరేళ్ల సదాయ్య కూడ గంజాయి వ్యాపారం చేస్తూ పలుమార్లు పోలీసులకు చిక్కి జ్కెలు పాలయ్యాడు. ఈ క్రమంలో ఆతడి వ్యాపారాన్ని ముందుకు తీసుక వెళ్లడానికి అతని భార్య, కుమారుడితో కలిసి గంజాయి దందాను కొనసాగిస్తుంది. వీరి వద్ద నుంచి నేరేళ్ల అపర్ణ భర్త సదయ్య కు మిత్రుడ్కెన నిమాజాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన మహ్మద్ మునవర్ అలీ అనే అతడు కూడ చేతులు కలిపాడు. మునవర్ అలీ నేరేళ్ల అపరర్ణ భర్త గతం ఇద్దరు కలిసి గంజాయి వ్యాపారం చేయగా ఇద్దారు 2017లో విజయవాడ లోని భవాణి పురం పోలీస్ స్టేషన్లో గంజాయిలో కేసులో అరెస్టు కాబ డి జ్కెలుకు వెళ్లారు. ఐనా తమ తీరు మార్చుకొని నేరేళ్ల సదయ్య కుటుంబ మరియు మునవర్ అలీ ఇదే దందా ను కొనసాగిస్తూ మహా రాష్ట్ర, నిజామాబాద్ మొదల్కెన ప్రాంతాల్లో అమ్మకాలు చేస్తున్నాడు. ఈ క్రమంలో నేరేళ్ల అపర్ణ అమె కొడుకు నేరేళ్ల అఖిల్ ఇద్దరు నిజామాబాద్కు చెందిన మునవర్ అలీ కోసం గంజాయి తరలిస్తు ఉండగా భద్రాచలంలో నమ్మదాగిన సమాచారంతో దాడి చేసి వీరి దందాకు తెరదింపారు. ఏఓబీ ఆంధ్రా ఒరిస్సా బార్డర్ నుంచి గంజాయిని అక్రమ రవాణ చేసి తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు సప్లయి చేస్తు కోట్లు గడిరచాడు. చివరకు హైదరాబాద్కు ఏపీ నుంచి గంజాయిని రవాణ చేయిస్తూ.. భద్రాచలం ఎక్సైజ్ పోలీసులకు కీలక నిందితుడితులు మునవర్ అలీ, దాత్తు పంచాల్ పట్టుబ డి కటకటాల పాలయ్యారు. వివరాల్లోకి వెళితే..ఏపీలోని పసుపులంక, చింతూరు, మోతుగూడెం ప్రాంతాల నుంచి మునవర్ అలీ అనే వ్యక్తి మరి కొంత మందితో 319 కిలోల గంజాయిని తరలిస్తున్న క్రమంలో గంజాయిని తీసుకవస్తున్న వారంత పట్టుబ డ్డారు. వారిని విచారించగా నిజామాబాద్కు చెందిన మునవర్ అలీ మరి కొంతమంది స్మగ్లర్లు గంజాయిని తీసుకవస్తున్నపుడు ఎక్సైజ్ పోలీసులు పది మందిని అరెస్టు చేశారు.



**భారీగా కేసులు..**
మునార్ అలీపై భద్రాచలంలో నమోదు కాబ డిన కేసులతోపాటు గతంలో అనేకంగా కేసులు ఉన్నాయి.
2017లో ఎన్డీపీఎస్ కిందా వచ్చె గంజాయిని సరపరా చేస్తూ నిజామాబాద్ టౌన్ 4లో ఒక కేసు,
2018లో నిజామాబాద్ రూరల్లో ఒక కేసు,
2007లో మహారాష్ట్రంలోని పాట్నాలో ఒక కేసు,
2013లో నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ల ఒక కేసు,
2017లో బాచన్నపేట్, వరంగల్ జి ల్లాలో ఒక కేసు,
2017లో పత్తిపాడు ఈస్ట్ గోదావరి జి ల్లాలో ఒక కేసు,
2017లో ఏపీలోని భావానిపురం లో ఒక కేసు,
2017లో విజయవాడలోని ఉంగుటూరులో ఒక కేసు నమోదు అయ్యాయి. 2024 సెప్టెంబ రు 23న ప్రస్తుతంలో భద్రాచలంలో గంజాయి అక్రమ రవాణ కేసులో నిందితుడిగా మారిన మునవర్ అలీని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు.
భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహిమ్ ఉన్నీసా బేగం సిబ్బంది కలిసి ఐదు కేసుల్లో భారీ మొత్తంలో 319 కేజీల గంజాయిని పట్టుకున్నారు.
పట్టుకున్న గంజాయి వివరాలు అంధ్రా ఒరిస్సా బార్డర్ (ఏఓబీ) నుంచి హైదారాబాద్కు తరలిస్తున్న 319 కేజీల గంజాయిని భద్రాచలం ఎక్సైజ్ శాఖ పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని తరలిస్తున్న రెండు కార్లు, ఒక స్కూటీని, మూడు బ్కెకలను 9 సెల్ ఫోన్ల ను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 79.75 లక్షలు, రెండుకార్లు, స్కూటీ, బ్కెక్ విలువ రూ. 21 లక్షలు మొత్తంగా రూ. కోటీ ఉంటుందని అంచనా వేశారు. గంజాయితో పాటు రెండు కార్లు, ఒక స్కూటీతో రెండు బ్కెకలు పాటు 9సెల్పోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో పది మంది అరెస్టుని అరెస్టు చేయగా నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఏపీ పసుపులంక నుంచి హైదారాబాద్ కు స్కూటీ పై తరలిస్తున్న 14 కేజీల గంజాయిని, చిత్తూరు నుంచి హైదారాబాద్ కు కారులో తరలిస్తున్న 100 కేజీలు, ఏపీ లోని మోతుగూడెం నుంచి హైదారాబాద్ కు కారులో తరలిస్తున్న 180 కేజీల గంజాయిని భద్రాచలం చెక్పోస్టు వద్దా పట్టుకున్నారు. మరో రెండు కేసుల్లో 25 కేజీల గంజాయిని పట్టుకున్నారు.

14 కేజీల గంజాయిని హైదారాబాద్కు తరలిస్తున్న క్రమంలో పతేనగర్ బాలనగర్కు చెందిన శక్తి రాహుల్, గోపిశెట్టి అక్షిత్లను అరెస్టు చేశారు. 100 కేజీల గంజాయిని పట్టుకున్న కేసులో పెద్దాపల్లి జి ల్లా పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తల్లికుమారులు నేరెళ్ల అపర్ణ, నేరెళ్ల అఖిల్లను అరెస్టు చేశారు. 180 కేజీల గంజాయి కేసులో బేగం బ జార్కు చెందిన దత్తు పంచాల్ను అరెస్టు చేశామని ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ జనార్థన్రెడ్డి , అసిస్టెంట్ కమిషనర్ జి .గణేష్ ఈఎస్ జానయ్యలు తెలిపారు. 20 కేజీల గంజాయిని హైదారాబాద్కు తరలించడానికి తరలిస్తున్న సమయంలో ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో ఒరిస్సా మల్కాన్ గిరి ప్రాంతానికి చెందిన గణేష్, శేఖర్ చౌదారిలను అరెస్టు చేశారు. గుంటూరుకు చెందిన బనిగెల మహేస్, బాపట్లకు చెందిన చేగుడి దినేష్ ఐదు కిలోల గంజాయిని తీసుక వస్తు ఉండగా ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు.
గంజాయిని పట్టుకున్న భద్రాచలం సీఐలు రహిమ్ ఉన్నీసా బేగం, ఎస్ రమేష్, ఎస్సైలు కే.గౌతం, అల్లూరి సీతామారామరాజు, హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ అలీం, కానిస్టేబుళ్లు కె. బాబు, వీరబాబు, రాకేష్, కిరణ్ కుమార్, నాగేశ్వర్రావులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ వీబీ కమలాసన్రెడ్డి అభినందించారు.

# వచ్చేనెల 9న సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ చెల్లింపు.

- ఈ నెల జీతంతో పండుగ అడ్వాన్సు ఒక్కొక్కరికి రూ.25 వేలు.
- కాంట్రాక్టు కార్మికుల కు బోనస్ చెల్లింపు పై తక్షణమే విధివిధానాలు ఖరారు.
- అధికారులను ఆదేశించిన సంస్థ సీఎండీ శ్రీ ఎన్. బలరామ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబరు 24,**రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇటీవల ప్రకటించిన 33 శాతం లాభాల వాటా బోనస్ ను వచ్చే నెల 9వ తేదీన చెల్లించేందుకు యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.. అమెరికా నుంచి వీసీ ద్వారా సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ మంగళవారం ఉదయం సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు , మంత్రివర్గ సభ్యులు, సింగరేణి సంస్థ 2023- 24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో 33 శాతాన్ని అనగా 796 కోట్ల రూపాయలను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. సింగరేణి చరిత్ర లో ఇది అత్యధికం కావడం విశేషం. సంస్థలో పనిచేస్తున్న సుమారు 42 వేల మంది అధికారులు, కార్మికులకు ఈ లాభాల వాటాను పంపిణీ చేయనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో తాము పనిచేసిన పని దినాల సంఖ్య ను పరిగణనలోకి తీసుకొని లాభాల వాటా బోనస్ చెల్లిస్తారు. సగటున ఒక్కొక్కరు సుమారు లక్షా తొంభై వేల రూపాయల చొప్పున లాభాల వాటా బోనస్ ను పొందే అవకాశం ఉంది. తొలిసారిగా కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా... సింగరేణి లో పని చేస్తున్న దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాల వాటా బోనస్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా విధి విధానాలను రూపొందించాలని సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. ముఖ్యంగా ఆర్థిక సంవత్సరంలో వివిధ కాంట్రాక్టర్ల వద్ద పనిచేసిన వారి వివరాలు, వారి సమాచారాన్ని పూర్తిగా సేకరించాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పండుగకు ముందే వారికి కూడా బోనస్ చెల్లింపు జరిగేలా చూడాలని స్పష్టం చేశారు.

నెల జీతంతో పండుగ అడ్వాన్సు ఒక్కొక్కరికి రూ.25 వేలు

లాభాల వాటా బోనస్ తో పాటు సింగరేణి సంస్థ ఎప్పటి లాగానే ఈ ఏడాది కూడా దసరా పండుగ అడ్వాన్స్ ను సింగరేణి ఉద్యోగులకు చెల్లించాలని సీఎండీ ఆదేశించారు. ఒక్కొక్కరికి 25 వేల రూపాయల పండుగ అడ్వాన్స్ ను చెల్లించనున్నారు. దీని కోసం సంస్థ 95 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. సెప్టెంబరు నెల జీతాలతోపాటే ఈ పండుగ అడ్వాన్స్ సొమ్మును కూడా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.

లాభాల వాటా బోనస్... పండుగ అడ్వాన్స్ చెల్లింపుకు రంగం సిద్ధం

లాభాల వాటా బోనస్ మరియు పండుగ అడ్వాన్సులు కలిపి దాదాపు 900 కోట్ల రూపాయలను సింగరేణి ఉద్యోగులకు చెల్లించనున్న నేపథ్యం లో సింగరేణి సిబ్బంది వ్యవహారాలు, ఆర్థిక విభాగాలు తగు ఏర్పాట్లు చేయాలని సీఎండీ ఆదేశాలు జారీ చేశారు.

# నేటి సమాజంలో ప్రతి విద్యార్థి ఆలోచన విధానంలో మార్పు రావాలి

- విద్యార్థులు లక్ష్యం వైపు గురి పెట్టాలి
- ప్రొటెక్షన్ అధికారి షేక్ మీరా




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 24:**సూర్యాపేట జిల్లా గరిడేపల్లి కస్తూరిభా గాంధీ పాఠశాల మరియు కళాశాలలో మంగళవారం బాలరక్ష భవన్ నుండి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పాఠశాల బాలికలకు విద్యార్థి దశలో ఆలోచన విధానం విద్యార్థి పాత్రపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు.

ఈ కార్యక్రమం జిల్లా బాలల పరిరక్షణ విభాగ ప్రొటెక్షన్ అధికారి షేక్ మీరా మాట్లాడుతూ నేడు సమాజంలో ప్రతి విద్యార్థి ఆలోచన విధానం మార్పు రావాలని ప్రతీ ఒక్కరు భవిష్యత్తుపై అవగాహన కలిగి ఉండి నిర్దిష్ట లక్ష్యంతో చదువు కోవాలని ప్రతి ఒక్కరు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా భవిష్యత్తు కార్యచరణ చేసుకోవాలని అన్నారు తల్లిదండ్రుల మన మీద పెట్టుకున్న ఆశలు, నమ్మకాన్ని భవిష్యత్తు లక్ష్యాన్ని సాధించే విధంగా ఉండాలన్నారు పిల్లలు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అప్పుడు మాత్రమే తల్లిదండ్రుల పట్ల మీ బాధ్యత పూర్తిస్థాయిలో నిర్వహించినట్టు అవుతుందని తెలిపారు పాఠశాల దశలో విద్యార్థి అన్ని అంశాలపై అవగాహన చేసుకోవాలని సమాజం మరియు ప్రస్తుత ఉన్న పరిస్థితులు అవగాహన చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం బాల రక్ష భవన్ అధికారి సాయి త్రిలోక్ మాట్లాడుతూ ఈ పాఠశాల దశలో పిల్లలు తీసుకుని నిర్ణయాలు మీ జీవితంలో పునాదుల్లా ఉంటాయని తెలిపారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని పెద్దల పట్ల విధేయులుగా ఉండాలని అన్నారు. ప్రతి విద్యార్థి గ్రామస్థాయి నుండి నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారే అని పాఠశాల ప్రాథమిక దశలో అన్ని విషయాలలో పూర్తిస్థాయి పరిజ్ఞానం సాధించాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వై.శైలజ ఉపాధ్యాయులు యల్.కల్పన, యం సుహాసిని, బి.రమ, జీ.సుశీల, వి.అనురాధ, యస్.కవిత, స్వప్న కుమారి, యండి. షాహిన్ బేగం మరియు పిల్లలు పాల్గొన్నారు.

# ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు క్షమాపణ చెప్పాలి



**సి కే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) సెప్టెంబర్ 24:** గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని విమర్శించే స్థాయి యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ బాలరాజ్ గౌడ్ గారికి లేదని గుర్తు చేశారు

స్థాయిని మరిచి విమర్శలు చేయడం బాలరాజ్ గౌడ్ గారికి తగదని టిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ కర్రె వెంకటయ్య. హితవు పలికారు మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో యాదగిరిగుట్ట దేవస్థానం కి నయా పైసా తేలేని ఎమ్మెల్యే ఐలయ్య

చేతగానితనానికి నిదర్శనం అని చెప్పుకొచ్చారు రేవంత్ రెడ్డి తోటి కొట్లాడి యాదగిరిగుట్ట అభివృద్ధికి నిధులు తీసుకొచ్చే దమ్ము బీర్ల ఐలయ్యకు లేదని తెలిపారు కెసిఆర్ హయాంలో యాదగిరిగుట్ట ఎంతో అభివృద్ధి చెందిందని తెలంగాణ ప్రజలందరికీ కెసిఆర్ ఒక పవిత్ర పుణ్యక్షేత్రాన్ని అందించారని తెలిపారు

సమైక్య పాలనలో అభివృద్ధికి నోచుకపోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ ని తెలంగాణ రాష్ట్రం ఏర్పాట తర్వాత ప్రత్యేక దృష్టి పెట్టి కెసిఆర్ దాదాపు 1200 కోట్లతో ఒక పవిత్ర పుణ్యక్షేత్రాన్ని నిర్మించారని

కాంగ్రెస్ పార్టీ వాళ్లు తెలుసుకోవాలని. సూచించారు

# సేవ శ్రమ రెండు ముఖ్యమైనవి



ప్రియదర్శిని విద్యాసంస్థల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాస్ రెడ్డి

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 24:** జీవితంలో ప్రతి ఒక్కరికి సేవ శ్రమ రెండు ముఖ్యమైనవేనని ప్రియదర్శిని విద్యా సంస్థల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఎన్. ఎస్. ఎస్. వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలన్నారు. బాధ్యతగల యువతతో ఆదర్శవంతమైన సమాజం




నిర్మించబడుతుందన్నారు. జీవితంలో ఎంత ఎదిగినా సమాజ సేవ, దేశ సేవ మరవరాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే స్వచ్ఛంద స్వచ్ఛత కార్యక్రమాల్లో విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనాలి కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జక్కుల రమేష్ యాదవ్, పోతప్రగడ శిరీష, కోలాహలం లక్ష్మణ్ రాజు, డిగ్రీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ మట్టపల్లి రవీందర్, సిహెచ్ బాలు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాల వాచ్మెన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏసుమల్ల రాములు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 24:** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల వాచ్మెన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏసు మల్ల రాములు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాములు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షునిగా చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ వాచ్మెన్ లకు ఏ సమస్య వచ్చినా వారి వెంటే ఉండి వారికి ప్రభుత్వం నుండి సొసైటీ నుండి అందాల్సిన ప్రతి ఫలాలను అందే వరకు పోరాటం చేస్తానని అన్నారు.

# ఎన్ఎస్పి అధికారులపై మంత్రి ఉత్తమ్ ఫైర్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 24:** సాగర్ ఎడమ కాలువ గండి పూడ్చి వేతలో ఎన్ఎస్పి అధికారుల నిర్లక్ష్యం పై మంత్రి ఉత్తమ్ మండి పడ్డారు.రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదనిత్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు ఆదేశం జారీ చేశారు.

రేపు సాయంత్రం లోగా సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేస్తామని రైతులకు ఉత్తమ్ హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ ఎన్ఎస్పి అధికారులు పాల్గొన్నారు.

# డెకాయిటీ కేసులో 5 గురు దొంగల అరెస్ట్.

- కేసులో కీలక సంచారం ఇచ్చిన అటో డ్రైవర్ కు సన్మానం చేసిన
- ఎస్పి సన్ ప్రీత్ సింగ్
- మేళ్లచెరువు %రూ% పరిధి డెకాయిటీ దొంగతనం కేసును ఛేదించిన కోదాడ రూరల్ సర్కిల్ పోలీసులు
- మొత్తం రూ.6 లక్షల 38 వేల విలువ సీజ్
- 5 గురు నింధితులను రిమాండ్ కు తరలింపు
- %ూా%6 పరారీలో ఉన్నాడు.
- సైంటిఫిక్ ఆధారలతో కేసును ఛేదించిన పోలీస్
- నేరాల నియంత్రణ, శాంతి భద్రతల రక్షణలో పౌరులు భగస్వామ్యం కావాలి.
- సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 24:**జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఇలాంటి కేసులు గత కొన్ని సంవత్సరాలుగా నమోదు కావడం లేదు, ఈ కేసుకు సంభందిని సైంటిఫిక్ ఆధారాలతో ముందుకు వెళ్ళి వేగంగా నింధితులను గుర్తించి కేసు ఛేదించడం జరిగినది అని భాగా పని చేసిన సిబ్బంది అందరికి ఎస్పీ ప్రశంషా పత్రాలు అందించి అభినందించడం జరిగినది. ఈ కేసు చెదనలో కోదాడ సబ్ డివిజన్ పోలీసులతో 7 బృందాలు ఏర్పాటు చేయడం జరిగినది అని ఎస్పి తెలిపారు

**కేసు వివరాలు**

మేళ్లచెరువు శివారు వెల్లటూరు కాలనీ గ్రామం నందు 19వ తేదీన తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఐదుగురు దొంగలు తమ్మిశెట్టి వెంకయ్య అనే బ్రిక్స్ వ్యాపారి ఇంట్లో తల్లుపు ఇనుప ప్లేట్ కట్ చేసి బలంగా పగలగొట్టి అక్రమంగా ప్రవేశించి వారి వద్ద ఉన్న ఆయుధాలతో వెంకయ్యను మరియు ఇద్దరు కూతుర్లను బెదిరించి వారిపై ఉన్న 6.5 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి ఆభరణాలు, రూ.50వే ల రూపాయల డబ్బు దొంగతనం చేసినారు. దీనిపై ఇంటి యజమాని తమ్మిషెట్టి వెంకయ్య ఫిర్యాదు మేరకు మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ నందు నేరం సంఖ్య 165/2024, సెక్షన్ 310(2), 333, 127(2) భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారం దేకాయిటి దొంగతనం కేసు నమోదు చేసి విచారణ చేయడం జరిగినది. జిల్లా ఎస్పీ, అధనపు ఎస్పీ, కోదాడ డిఎస్పి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దొంగల కోసం అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డివిజన్ డి.ఎస్ పీ శ్రీధర్ రెడ్డి, ఆధ్వర్యంలో 7 పోలీసు బృందాలు ఏర్పాటు చేయడం జరిగినది. కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, తన సిబ్బందితో అనంతగిరి పోలీసు స్టేషన్ పరిధిలో ఖమ్మం వెళ్ళే జాతీయ రహదారి 365 పై శాంతినగర్ వద్ద మంగళవారం ఉదయం వాహనాలు తనిఖీ చేయుచుండగా అనుమానంగా వస్తున్న ఇన్నోవా కారును గుర్తించి తనిఖీ చేసి కారులో కూర్చున్న 5 గురు వ్యక్తుల ను గుర్తిచారు, వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాకు చెందిన %ూా%1 వేమవరపు నాగరాజు, %ూా%3 వేమవరపు పుల్లారావు, %ూా%4 బిక్షాలు, నల్గొండ జిల్లాకు చెందిన %ూా%2 రమావత్ మాత్రు, నాగూర్ కర్నూల్ జిల్లాకు చెందిన %ూా%5 చిక్కల అంజనేయు లను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణ లో భాగంగా వీరు మేళ్లచెరువు శివారు వెల్లటూరు గ్రామంలో బ్రిక్స్ వ్యాపారి ఇంట్లో కత్తులతో బెదిరించి దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించడం జరిగినది. వీరి నుండి రూ.1,62,250/- రూపాయల విలువగల 6.5 తులాల బంగారం అభరణాలు,రూ.12000/- వేయిల విలువగల 30 తులాల వెండి, రూ.38250/- రూపాయల డబ్బు, నేరానికి ఉపయోగించిన రూ.3,50,000/- విలువగల ఇన్నోవా కారు,రూ.75,000/- విలువ 5 మొబైల్స్,దొంగతనానికి ఉపయోగించిన 5 కత్తులు, 2 జతల చేతి గ్లౌజులు, మాస్క్ లు సీజ్ చేయడం జరిగినది.

%ూా%1 నాగరాజుకు మల్లారెడ్డిగూడెం లో బంధువులు ఉన్నారు. నాగరాజు గతంలో మల్లారెడ్డిగూడెంలో భందువుల పెల్లికి వచ్చివెళ్ళేటప్పుడు మార్గం మద్యలో మేళ్లచెరువు నందు కోళ్ళు అమ్ముతున్న %ూా%6 వేముల వెంకటేశ్వర్లు (మిర్చి విత్తనాల వ్యాపారి) వద్ద కోళ్ళు కొనే సమయంలో పరిచయంఏర్పడి ఇద్దరు స్నేహితులయ్యారు, %ూా%1 నాగరాజు డ్రైవర్ కావడం వల్ల వ్యాపారం గురించి వెంకటేశ్వర్లుతో మాట్లాడేవాడు. నాగరాజుకు డబ్బు అవసరం ఉన్నందున విషయాన్ని %ూా%6 వెంకటేశ్వర్లుకు తెలుపి ఏదైనా దొంగతనానికి పాల్పడాలని నిశ్చయించుకుని, సహాయం చేయాలని వెంకటేశ్వర్లుని అడగగా మేళ్లచెరువు శివారు వెల్లటూరు గ్రామంలో ఉన్న బ్రిక్స్ వ్యాపారి తమ్మిశెట్టి వెంకయ్య ఇంట్లో దొంగతనం చేస్తే 30 లక్షల వరకు డబ్బు దొరుకుతుందని తెలిపినాడు. పథకం ప్రకారం %ూా%6 వెంకటేశ్వర్లు చెప్పిన విధంగా నింధితులు ఐదుగురు %ూా%2 రమావత్ మాత్రు తన స్నేహితుని వద్ద తెచ్చిన ఇన్నోవా కారులో వచ్చి బ్రిక్స్ వ్యాపారి తమ్మిశెట్టి వెంకయ్య ఇంటి తలుపుకు ఉన్న ఇనుప రేకు తొలగించి, బలంగా పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లో నిద్రిస్తున్న వెంకయ్యను, అతని ఇద్దరి కూతుళ్లను కత్తులతో బెదిరించి 6.5 తులాల భంగారం, 30 తులాల వెండి, 50 వేల రూపాయల డబ్బు దొంగిలించారు. ఇంట్లో వారు ఇవ్వరికీ సమాచారం ఇవ్వకుండా ముందుగా ఇంట్లో వారి 4 మొబైల్స్ ను తీసుకుని, దొంగతనం పూర్తి అయినాకా ఇంటి బయట పడేసి వెళ్ళినారు. దొంగతనం చేసి వెళ్ళేటప్పుడు ఇంటి బయట నుండి డోర్ కు బేడెం పెట్టి వెళ్ళినారు. ఇంట్లో వారు వెంకయ్య కూతురు ఇంట్లో ఉన్న మరో ఫోన్ తో పక్కింటి వారికి సమాచారం ఇవ్వగా వారు 100 కు ఫోన్ చేసి పోలీసులకు సంచారం ఇవ్వడం జరిగినది. కేసులో ఉపయోగించిన ఇన్నోవా కారు డిల్లీ రిజిస్ట్రేషన్ తో కూడినది, ఇది టోల్ ప్లాజా వద్ద కూడా గుర్తించడం జరిగినది.

ఈ కేసులో కీలక సమాచారం ఇచ్చిన సాదారణ పౌరుడు ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారం ఈ కేసు చెదనలో చాలా ఉపయోగపడినది. ధైర్యంగా సమాచారం ఇచ్చిన ఆటో డ్రైవర్ ను ఎస్పీ అధికారుల సమక్షంలో సన్మానించారు. నేరాలకు సంభందించి పౌరుల బాద్యతగా సమాచారం ఇవ్వాలి, నేరాల నియంత్రణలో, శాంతి భద్రత ల రక్షణలో ప్రజల బగస్వామ్యం చాలా ముఖ్యమైనది అని ఎస్పీ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాకు చెందిన %ూా%1 వేమవరపు నాగరాజు, %ూా%2 వేమవరపు పుల్లారావు, %ూా%4 బిక్షాలు బందువులు. %ూా%2 రమావత్ మాత్ర, %ూా%5 చిక్కల అంజనేయులు స్నేహితులు. %ూా%1 నాగరాజు, మెల్లచెరువు కు చెందిన %ూా%6 స్నేహితులు.

నింధితులపై గత నేర చరిత్ర :

నిందితులు%ూా%1 పై ఆంధ్రాలో కంచికలచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా కేసు, వీర్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం తరలింపు కేసు, ఖమ్మం జిల్లా మధిర టౌన్ లో దొంగతనం కేసులు ఉన్నాయి.నిందితుడు%ూా%2 పై రాచకొండ కమిషనరేట్ పరిధి మీర్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు దొంగతనం కేసులు ఇబ్రహీంపట్నం ఉప్పల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కొక్క దొంగతనం కేసు నల్గొండ జిల్లా చింతపల్లి పరిధిలో రెండు దొంగతనం కేసులు మొత్తం ఏడు కేసులు ఉన్నాయి. కేసులో భాగా పని చేసిన అధనపు ఎస్పీ నాగేశ్వర రావు, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, సిఐ రజిత రెడ్డి, మేళ్లచెరువు ఎస్సై పరమేష్, అనంతగిరి ఎస్సై నవీన్, కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, చింతలపాలెం ఎస్సై సైది రెడ్డి, సిసిఎస్ సిబ్బందిని, ఐటీ సెల్ సిబ్బందిని, సబ్ డివిజన్ టెక్నికల్ టీం సిబ్బందిని ఎస్పీ అభినందినచి రివార్డ్స్ అందించారు. ఇట్టి విలేకరుల సమావేశంలో

ఎస్పీ తోపాటుగా జిల్లా అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, మేళ్ళచెరువు ఎస్సై పరమేష్, అనంతగిరి ఎస్సై నవీన్, కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, టెక్నికల్ టీం సిబ్బంది ఉన్నారు.

## లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

- వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల కు సత్వర న్యాయం చేకూరేలా భాద్యతగా విధులు నిర్వర్తించాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 24,** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరగకుండా నిత్యం పెట్రోలింగ్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నేర విచారణలో జాప్యం జరగకుండా బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా బాధ్యతగా పనిచేయాలని సూచించారు. సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.అదే సమయంలో పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారుల పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై రమణారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ టి ఆర్ కేసు పై జాప్యమేల.

ఆదివాసి కుటుంబం నిరసన .



**సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :**ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రలో తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఆదివాసి కుటుంబం నిరసన వ్యక్తం చేశారు. ఆదివాసీ కుటుంబానికి చెందిన ఇర్ప. వెంకట నర్సమ్మ, గుమ్మడిదొడ్డి గ్రామాని కి చెందిన వారు.ఆ మహిళా కు అరుణాచలాపురం గ్రామ శివారులో సర్వే నెంబర్:69/1 లో 3 ఎకరాల భూమి వుంది. 1999సం// నుండి ప్రభుత్వ పట్టా కలిగి ఉన్నారు. అట్టి భూమిని పాయబాటల గ్రామానికి చెందిన కొప్పుల. చొక్కారావు అనే గిరిజనేతరుడు కౌలు పేరు తో అక్రమంగా తమ భూమిని ఆక్ర మించు కున్నారని ఆరోపించారు. తన భర్త 2022 లో మరణించిన అనంతరం తమ భూమిని అతను ఆక్రమించు కున్నారని తెలిపారు. న్యాయం చేయమని కోరుతూ 2022 సం. ఏటూరునాగారం ఐటిడిఏ లో భూ బదలాయింపు చట్టం కేసు నమోదు అయింది. మూడు వాయిదాలకు పూర్తి ఆధారాలతో హాజరు అయినప్పటికి తుది తీర్పు ఇవ్వటం లో అధికారులు నిర్లక్ష్యం వహించటం పై ఆదివాసీ సంఘాలు మండిపడుతున్నాయి. ఈ విషయంపై ఆదివాసి మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, జాప్యంపై నిరసన వ్యక్తం చేస్తూ, మంగళవారం వాజేడు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమ చట్టాలు, ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతం అయినా వాజేడు మండలంలో గిరిజనులకే న్యాయం జరగటం లేదని, నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం నేత లు టింగా. బుచ్చయ్య, బోడెబోయిన. సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఆదివాసి మహిళకు న్యాయం జరిగే వరకు దశల వారి పోరాటాలు నిర్వహించ నున్నట్లు ఏ ఎస్ పి నాయకులు విలేకరులకు తెలిపారు.

## జోనల్ గేమ్స్ లో యూనివర్సల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**తల్లాడ, సెప్టెంబర్ 23 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ:డాన్ బాస్కో లో జరిగినటువంటి జోనల్ గేమ్స్ నందు యూనివర్సల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.

ఆర్ జిగీష జూనియర్స్ లాంగ్ జంప్ మొదటి స్థానం.ఎన్ భార్గవి కబడ్డీ జూనియర్స్. కే గౌతమి ఖో ఖో జూనియర్స్ పి అను శ్రీ కబడ్డీ సీనియర్స్.జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయినారు, ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ప్రసన్నన్ మాట్లాడుతూ మా విద్యార్థులు ఆటలో రాణించుట జిల్లా స్థాయి సెలెక్ట్ అయినందుకు వాళ్ళందరికీ, కంగ్రాట్యులేషన్స్ మరియు పిఈటి నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు మా స్కూల్ నుండి సెలెక్ట్ . అయినందుకు చాలా గర్వకారణం మరియు ఆనందంగా ఉంది ఎంపికైనటువంటి బాలికలకు హృదయపూర్వక శుభాకాంక్షలు, తెలిపారు

## విద్యుత్ షాక్ తో రైతు మృతి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 24:** మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన త్రిపురం సతీష్ రెడ్డి వయసు 36 సంవత్సరాలు వ్యవసాయ పొలం వద్ద మోటర్ పనిచేయటం లేదని స్టార్టర్ బాక్స్ ను పరిశీలించగా ఫీజు వైరు కట్ అయిందని అది వేస్తుండగా విద్యుత్ షాక్ తో రైతు త్రిపురం సతీష్ రెడ్డి మృతి మృతి చెందాడని భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి



- రెసిడెన్షియల్ పాఠశాలలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో పాల్గొన్న
- ఎంపీడీవో బాణాల శ్రీనివాస్

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 24:**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో

భాగంగా మఠంపల్లి గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామ వీధుల్లో తిరుగుతూ స్వచ్ఛతహి కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించి పాఠశాల విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో





ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుధాకర్ కళాశాల ప్రిన్సిపల్ మంజుల ఇన్చార్జ్ ఎంపిఓ పంచాయత్ సెక్రెటరీ అంగన్వాడి టీచర్లు ఆశాలు ఏఎన్ఎం వర్కర్లు మరియు సిబ్బంది విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది.

## అఖిలభారత రైతు సమైక్య రాష్ట్ర కమిటీ సమావేశం

**సికె న్యూస్ :** రైతుల పెట్టుబడి సహాయం కోసం తక్షణమే 10 ఎకరాల లోపు సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా అమలు చేసి ఎకౌంట్లో డబ్బులు జమ చేయాలని, రైతులు పండించే అన్ని రకాల వరి ధాన్యాలకు క్వింటాకు 500 రూపాయల బోనస్ వర్తింపచేయాలని, రైతుల రెండు లక్షల రుణాలను బేషరతుగా మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.

ఈరోజు అఖిలభారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వసుకుల మట్టయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లోని బిఎన్ హాల్లో జరిగింది.

ఈ సమావేశంలో రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి 30 లక్షల ఎకరాల సాగు అవుతున్న అధిక వర్షాలు ప్రభుత్వ విధానాలతో రైతుల పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని ఒకవైపు ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోయి మరోవైపు అధిక వర్షాలతో పంటలు కోల్పోయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ప్రధాన పంటలైన పత్తి మొక్కజొన్న తీవ్రంగా దెబ్బతిన్నాయని కేవలం వారి పంట మాత్రమే కొంత ఆశాజనకంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు ప్రభుత్వం రైతులకు అనేక ఆశాజనకమైన హామీలు ఇచ్చి ఆచరణలో మొండి చేయి చూయిస్తున్నదని వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులను ఆదుకునేందుకు ఎకరాకు పదివేలు ఇస్తామని చెప్పి నేటికీ క్షేత్రస్థాయిలో పంటల సర్వే చేపట్టకుండా ఎలా ఆదుకుంటారని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని అంటూనే ఆచరణలో కుంటి సాకులతో అమలు చేయడం లేదని 72 లక్షల మంది రైతులలో బ్యాంకర్స్ ఇప్పటివరకు కేవలం 12 లక్షల మందికి మాత్రమే పంట రుణాలు ఇచ్చారని అలాగే రైతులు అనేక దశాబ్దాలుగా భూములు సాగు చేసుకుంటూ వారసత్వంగా వస్తున్న భూములను సైతం రికార్డులోంచి తొలగించి అనేక ఇబ్బందులకు గత ప్రభుత్వం గురిచేసిందని సరిచేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ సరి చేయకపోవడం విడ్డురంగా ఉందన్నారు. అలాగే రైతులు పండించిన వరి ధాన్యానికి ఎకరాకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి ప్రస్తుతం సన్న రకం వరి ధాన్యానికే ఇస్తామని అనడం సరైంది కాదన్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకోవాలని ఎన్నికల హామీలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతాంగ పోరాటాలను ఉధృతం చేయాలని నిర్ణయించినట్లు ఈ క్రమంలో అక్టోబర్ 15న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టనున్నట్లు రైతులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య మహమ్మద్ ఇస్మాయిల్ వక్కల కిషన్ సింగతి మల్లికార్జున్ నాగేల్లి కొమరయ్య కర్ర రవీందర్ గౌడ్ ప్రభాకర్ రెడ్డి మారయ్య అంజయ్య పెంటయ్య ఓడ్డే నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో లూర్దు మాత విద్యార్థులు ప్రతిభ



**తల్లాడ, సెప్టెంబర్ 23 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో తల్లాడ మండలం నుండి విద్యార్థులు అన్ని పోటీలలో బహుమతులు కైవసం చేసుకున్నారు

మండల పరిధిలోని పినపాక డాన్ బోస్కో పాఠశాలలో ఏర్పాటుచేసిన నాలుగు మండలాలు జోనల్ స్థాయి క్రీడా పోటీలలో బాలికలకు జరిగిన జట్లు అన్ని క్రీడలలో ప్రథమ బహుమతులు సాధించారు పోటాపోటీగా జరిగిన ఈ యొక్క క్రీడలలో తల్లాడ మండల తరపున బహుమతులు కైవసం చేసుకున్నారు అనంతరం బహుమతులు ప్రధానోత్సవం పాఠశాల ప్రిన్సిపల్ మరియు క్రీడల కన్వీనర్ చేతుల మీదుగా అందుకున్నారు ఈ కార్యక్రమంలో సిస్టర్ ప్రసన్న, పిటి చలపతి, ఉదయ్ రాణి, నవీన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులను విద్యార్థులను అభినందించారు.

## ఉమ్మడి మండలల నూతన పెబ్బేరు శ్రీరంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం లో పాల్గొన్నఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

- శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి



శ్రీరంగాపూర్ సికె న్యూస్ :మంగళవారం పెబ్బేరు మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నందు నూతన మార్కెట్ కమిటీ సభ్యులు వారి పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో.ఇట్టి నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం చేయడం జరిగింది.

ముందుగా పెబ్బేరు చౌరస్తాలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. అక్కడి నుండి పెబ్బేర్ మార్కెట్ యార్డ్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు చేరుకోవడం జరిగింది.

బీరం రాజశేఖర్ రెడ్డి సభ ను ఉద్దేశించి మాట్లాడుతూ...

నూతన మార్కెట్ కమిటీ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. అలాగే ఎమ్మెల్యే మీరు అన్యదా భావించకండి నేను మాట్లాడే సందర్భం ఇదే అని భావిస్తున్నాను కాబట్టి మాట్లాడుతున్నాను మా శ్రీరంగాపూర్ మండలానికి ఇట్టి మార్కెట్ కమిటీ విషయంలో అన్యాయం జరిగింది భవిష్యత్తులో మా మండలానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని ఈ వేదిక నుండి ఎమ్మెల్యే కోరుతున్నాను..

మరియు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద రూపంలో దాదాపు కొన్ని కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. కాబట్టి..ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసినటువంటి దోషులకు శిక్ష పడేవిధంగా చూడగలరని ఎమ్మెల్యే గారిని కోరారు. ఇట్టి కార్యక్రమంలో.. శ్రీరంగాపూర్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు మండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజ గౌడ్ మండల యువజన అధ్యక్షులు సురగౌని చిన్న గౌడ్ మండల ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న వెంకటాపూర్ గ్రామ అధ్యక్షులు వెంకటయ్య శేరుపల్లి కాంగ్రెస్ నాయకులు ఎమ్ వెంకటయ్య కంబాలాపూర్ కాంగ్రెస్ కన్వీనర్ డి మల్లేష్ మాజీ సర్పంచ్ ఎమ్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలని పరామర్శించి రెండు లక్షల ఎల్ ఓ సి ని అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి



శ్రీరంగాపూర్ సికె న్యూస్ ::శ్రీరంగాపూర్ మండలం పర్యటనలో భాగంగా శ్రీరంగాపూర్ మండలం అంబేద్కర్ కాలనీ కి చెందిన కే మానస కే బీసన్న గత 15 రోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో హార్ట్ సర్జరీ చేయించుకున్నారు.

వారిని ఈరోజు శ్రీరంగాపురంలో వారి స్వగృహం నందు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పరామర్శించి బాధితురాలు త్వరగా కోలుకోవాలని అన్నారు.

అలాగే బాధితురాలికి తక్షణ సహాయంగా రెండు లక్షల ఎల్ఓసిని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అందజేయడం జరిగింది.

అలాగే బాధితురాలి పై చదువులకు తాను అండగా ఉంటానని.వారి కుటుంబ సభ్యులతో మేఘారెడ్డి మాట్లాడి వారికి ధైర్యం ను కల్పించారు.

ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న మండల కాంగ్రెస్ నాయకులు వాయిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్ కు జైలు శిక్ష

సికె న్యూస్ :తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్ కు మూడు సంవత్సరాలజైలు శిక్ష మరియు 4000 రూపాయల జరిమా నా విధిస్తూ తొర్రూర్ సీనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత తీర్పునిచ్చారు అని తొర్రూర్ ఎస్సై ఉపేందర్ తెలిపినారు..ఎస్ఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం 2013 సంవత్సరంలో అప్పటి తొర్రూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ రాజేష్ నాయక్ తొర్రూరు గ్రామపంచాయతీ ఆఫీస్ లో అర్ధరాత్రి ఒక మహిళతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడగా అప్పటి తొర్రూర్ ఎస్ఐ గా ఉన్న రాయల.వెంకటేశ్వర్లు పట్టుకొని కేసు నమోదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ సార్ల రాజు విచారణ చేపట్టి కోర్టులో చార్జీషీట్ ఫైల్ చేయనైనది. సాక్షాదారులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి గణేష్ ఆనంద్ ,రేవతి దేవి కేసు వాదించగా కేసు పూర్వాపరాలను పరిశీలించి తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు 4 వేల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.

# దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలి...





- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్
- కాళేశ్వరం-మంథని- రామగిరి సర్క్యూట్ అభివృద్ధి చర్యలు
- గౌతమేశ్వర ఆలయం వద్ద 2027 పుష్కరాల నిర్వహణకు చర్యలు
- సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కళా భారతి నిర్మాణానికి స్థలం గుర్తింపు
- దేవాలయాలు, పర్యాటక అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యల పై సమీక్షించిన దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ

సి కె న్యూస్ మంథని/ సెప్టెంబర్ -24: మంథని ప్రాంతంలోనే దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. మంగళవారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మంథని లోని మహా లక్ష్మి దేవాలయంలో దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హన్మంత రావు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌతమేశ్వర దేవాలయాన్ని పురావస్తు శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం పురపాలక కార్యాలయంలో దేవాలయాలు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ, కాళేశ్వరం దేవాలయం, మంథని పరిసర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలను సందర్శించామని అన్నారు. కాళేశ్వరం -మంథని- రామగిరి సర్క్యూట్ ను అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

కాళేశ్వరం దేవాలయం లోపల, పరిసరాలో అభివృద్ధి పనులు చేపట్టే భక్తులకు అవసరమైన వసతులు ఏ రకంగా కల్పించాలనే అంశం పై కాళేశ్వరంలో చర్చించామని అన్నారు. గోదావరి నది ఏ రకంగా శుభ్రం చేయాలి, పుణ్య స్నానాలు చేసేందుకు అవసరమైన షవర్, మహిళలకు స్నానాల గదుల ఏర్పాటు మొదలగు అంశాలను చర్చించామని అన్నారు. మంథని లోని మంత్రపూట క్షేత్రంలో బౌద్ధ కాలం జన కాలం నాటి విగ్రహాలు దొరికాయని, ఇక్కడ దేవాలయాలను సందర్శించి పెద్దలు, అర్చకులు అధికారులతో చర్చించి అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు.

మంథనిలోని దేవాలయాలను సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు , వచ్చే భక్తులకు కావాల్సిన సదుపాయాల కల్పన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి రూపొందించే ప్రణాళికల్లో స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు. 2027 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని, దానికి సంబంధించి ఘాట్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గౌతమేశ్వర ఆలయం వద్ద పుష్కారాల సమయంలో పార్కింగ్ ఎక్కడ చేయాలో పరిశీలించాలని అన్నారు. మంథనిలో ఉన్న దేవాలయానికి ఒక గుడి నుంచి మరో గుడికి హెరిటేజ్ వాకింగ్ చేసే దిశగా ప్రణాళిక చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయాలకు సంబంధించి కామన్ పార్కింగ్ ఏరియా ఏర్పాటు చేయాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా కళాభారతి లాంటి భవనం నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయాలని అన్నారు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని పట్టణంలో 6 దేవాలయాలు 2 కిమి రెడియస్ లో ఉన్నాయని అన్నారు. సిలేశ్వర సిద్దేశ్వర దేవాలయం పురావస్తు శాఖ పరిధిలో ఉంటుందని అన్నారు.

గౌతమేశ్వర ఆలయం వద్ద స్నానాల ఘాట్, షవర్లు, స్నానపు గదులు ఏర్పాటు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, స్కంద పురాణం క్రింద గౌతమేశ్వర ఆలయ పురాణం తెలుసుకొని దీనికి సంబంధించి లైట్ షో, వాటర్ షో ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. మహాలక్ష్మి ఆలయం వద్ద ఉన్న మహాలక్ష్మి చెరువు ఆక్రమణలు తొలగించి పునరుద్ధరిస్తామని, చెరువులో డ్రైనేజీ వాటర్ కలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యాటకశాఖ పరిధిలో రామగిరి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, తహసిల్దార్, పురావస్తు శాఖ అధికారులు, దేవాదాయశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, వీడియో కాన్ఫరెన్స్

- మహబూబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

(మహబూబాబాద్ జిల్లా సికె న్యూస్ :మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం, హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లుతో స్పెషల్ సమ్మరి రివిజన (ఎస్ఎస్ఆర్) పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలి::ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ .నెట్ 2.0 పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ

రాష్ట్రంలో ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.

మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, స్పెషల్ సమ్మరీ రివిజన్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతం పైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి 100% ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని అన్నారు.

పెండింగ్ ఉన్న ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సీ.ఈ.ఓ ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు నోటీసు జారీ చేసి నిర్దేశిత ప్రొసీజర్ ఫాలో అయిన తరువాత తొలగించాలని అన్నారు.

ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు.

నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లను అప్ లోడ్ చేయాలని అన్నారు.

బి.ఎల్.ఓ యాప్ వినియోగం పై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 ముందు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మహబూబాబాద్,తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, తహసిల్దార్స్ భగవాన్ రెడ్డి, సైదులు, డిసిఓ వెంకటేశ్వర్లు, కలెక్టర్ ఏఓ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.








## NSS day జరుపుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూనిట్ సభ్యులు

కళాశాల ప్రిన్సిపల్%ణతీ.దీ%. రాములు అధ్యక్షతన






(మహబూబాబాద్ జిల్లా సికె న్యూస్ :ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూరు నందు ఈ రోజు జాతీయ సేవా పథకం యూనిట్ 1 మరియు యూనిట్ 2 ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ %ణతీ.దీ%. రాములు అధ్యక్షతన కళాశాల ఆవరణంలో %చీరూ ఖుఎ% ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పనిచేయాలని, పచ్చదనం పరిశుభ్రత పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ముందుండాలని, సోదర భావంతో పనిచేసే తత్వం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో %చీరూ ౯ాతీశీస్త్రతీఖుఎ శీటటఱఛవతీం% వాల్య నాయక్, సుజాత, సీనియర్ అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రవీంద్రారెడ్డి శాంతి కుమార్ మరియు %చీరూ% వాలంటర్లు పాల్గొన్నారు.

## రేపే వాహనాల వేలం.

- వేలంలో అశోక్ లై లాండ్, 25 ద్విచక్ర వాహనాలు.
- ఎక్సేంజ్ సీఐ.బిక్షపతి.

గూడూరు మహబూబాబాద్ సికె న్యూస్ :మండలంలో ఉన్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైంజ్ కార్యాలయం నందు గురువారం రోజున వాహనాల వేలం వేయడం జరుగుతుందని సిఐ బిక్షపతి తెలిపారు ఈ వాహనాల వేలంలో 1అశోక్ లేలాండ్, 25 ద్విచక్ర వాహనాలు వేలంలో ఉంటాయని సీఐ బిక్షపతి తెలుపుతూ వేలంలో పాల్గొనే వారు అశోక్ లేలాండ్ వాహనానికి 50వేల రూపాయలు, ద్విచక్ర వాహనాలకు ఒక్కొక్కటి చొప్పున 20,000 ఈఎండి ముందుగానే గురువారం 10 గంటల లోపే చెల్లించి వాహనాల వేలంలో పాల్గొనాలని సీఐ బిక్షపతి తెలిపారు.